మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు ప్రజావాణి చానెల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
(కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత)
Ph: 9440032006

| రాజన్న సిరిసిల్ల | బుధవారం | 29.04.2026 | సంపుటి : 01 | సంచిక : 113 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 29.04.2026 | Volume : 01 | Issue : 113 | Pages : 12 | Cost : 2/- |

## ఇవాళ టెన్త్ ఫలితాలు

మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాల ప్రకటన.
5 లక్షలకు పైగా విద్యార్థుల ఉత్కంఠ.
వాట్సాప్ ద్వారా ఫలితాల తెలుసుకునే సదుపాయం.




వివరాలు 2లో..

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

మంత్రి పొన్నం ప్రభాకర్.
ధాన్యం కొనుగోలు కేంద్రాలపై కీలక ఆదేశాలు.
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచన.
తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు.

వివరాలు 2లో..



## కవిత వ్యాఖ్యలను ఖండించిన దానం నాగేందర్



రాష్ట్రంలో ప్రజా పాలననే కొనసాగుతోంది.
తల్లిదండ్రుల గౌరవంపై సూచనలు.
సీఎం కృషిని కొనియాడిన ఎమ్మెల్యే.

వివరాలు 2లో..

## ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కీలకం

- సీఎం రేవంత్ రెడ్డి.
- మీర్ఖాన్‌పేటలో పోలీస్ కమిషనరేట్ భూమిపూజ.
- భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులకు శ్రీకారం.
- మావోయిస్టులకు లొంగిపోవాలంటూ పిలుపు.

వివరాలు 2లో..



## టీనేజ్ బాలికలకు సైకిల్ రైడింగ్ శిక్షణ ప్రారంభం

- స్నేహ సమ్మర్ ప్రోగ్రాంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు.
- లైఫ్ స్కిల్స్‌తో బాలికలకు సాధికారత.
- 'అమ్మకు అక్షరమాల' ద్వారా మహిళలకు విద్యాబోధన.

వివరాలు 2లో..



## విశాఖలో గూగుల్ ఏఐ డేటా హబ్ శంకుస్థాపన

ఐటీ రంగంలో ఏపీకి కొత్త దిశ.
విశాఖను ఏఐ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యం.
కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రశంసలు.




వివరాలు 2లో..




## మాజీ మావోయిస్టులకు కొత్త జీవితం

- గిరిదర్శకులుగా నియామకం.
- సీఎం చేతుల మీదుగా నియామక పత్రాల అందజేత.
- పర్యాటక రంగంలో గిరిజన యువతకు అవకాశం.
- సమాజంలో భాగస్వామ్యం దిశగా వినూత్న చర్య.

హైదరాబాద్, ఏప్రిల్ 28:

అజ్ఞాతం వీడి సాధారణ జీవితంలోకి రావాలనుకునే మాజీ మావోయిస్టులకు కొత్త అవకాశాలను కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో 20 మంది మాజీ మావోయిస్టు గిరిజన యువకులను గిరిదర్శకులుగా నియమించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమం భారత్ ఫ్యూచర్ సిటీ పరిధిలో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భూమి పూజ సందర్భంగా జరిగింది. గిరిజన యువతకు స్థిర జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశంతో వారికి శిక్షణ ఇచ్చి పర్యాటక శాఖ ఆధ్వర్యంలో టూరిస్ట్ గైడ్లుగా నియమించారు. పోలీసు, గిరిజనాభివృద్ధి, పర్యాటక, అటవీ, దేవాదాయ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు సహాయం చేసే విధంగా

మిగతా 2లో...

## మెదక్‌లో ఘోర రోడ్డు ప్రమాదం



ఆర్టీసీ బస్సు, లారీ ఢీ.
30 మందికి గాయాలు.. ముగ్గురి పరిస్థితి విషమం.
ఆసుపత్రికి తరలించిన క్షతగాత్రులు.
గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమం.

వివరాలు 2లో..

బుధవారం ,
ఏప్రిల్ 29, 2026
నవ సమాజ ప్రజావాణి తెలుగు దైలీ



# మెదక్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**, మెదక్, ఏప్రిల్ 28:**
మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కొల్చారం సమీపంలో ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు, ధాన్యం లోడుతో వెళ్తున్న లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సుమారు 30 మంది ప్రయాణికులు గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి మెదక్ వైపు వెళ్తున్న బస్సు, ముందున్న లారీని ఢీకొన్నట్లు సమాచారం. ఢీకొన్న ప్రభావంతో బస్సులో ఉన్న ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఘటన స్థలంలోనే స్థానికులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మిగతా గాయపడిన వారికి కూడా చికిత్స కొనసాగుతోంది. ప్రమాదం తీవ్రత దృష్ట్యా వెంటనే అంబులెన్స్‌ల ద్వారా వారిని ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులను మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వైద్య సిబ్బంది అత్యవసర సేవలను అందిస్తూ గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనతో ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఇవాళ టెన్త్ ఫలితాలు

**, హైదరాబాద్, ఏప్రిల్ 28:**
తెలంగాణ పదో తరగతి విద్యార్థుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడనుంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎస్సీఈఆర్టీ (SCERT) కార్యాలయంలో విద్యాశాఖ 10వ తరగతి ఫలితాలను అధికారికంగా విడుదల చేయనుంది. . మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించిన ఈ పరీక్షలకు తెలంగాన వ్యాప్తంగా మొత్తం 5,28,000 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 5.17 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు ఉండగా, 10 వేల మందికి పైగా సప్లిమెంటరీ విద్యార్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. అధికారిక వెబ్‌సైట్ https://bse.telangana.gov.in/
ఈ ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా విడుదల చేయనున్నారు. పరీక్షలు ముగిసిన తక్కువ కాలంలోనే ఆన్సర్ షీట్ల వాల్యుయేషన్ ప్రక్రియను పూర్తి చేసిన విద్యాశాఖ, విద్యార్థుల పై చదువులకు ఆటంకం కలగకుండా తగిన సమయానికే ఫలితాలను సిద్ధం చేసింది. వాస్తవానికి మే తొలి వారంలో రిజల్ట్స్ విడుదల చేస్తారని ప్రచారం జరగగా.. విద్యార్థుల భవిష్యత్ కోసం త్వరగా మూల్యంకనం చేసి ఫలితాలు విడుదల చేస్తున్నట్లు విద్యాశాఖ తెలిపింది. బుధవారం మధ్యాహ్నం నుంచి విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్ల ద్వారా అధికారిక వెబ్‌సైట్లలో ఫలితాలను చూసుకోవాలని సూచించారు. ఈ ఏడాది నుంచి తెలంగాన టెన్త్ క్లాస్ ఫలితాలు వాట్సాప్‌లో కూడా తెలుసుకోవచ్చు.
వాట్సాప్‌లోనే 10వ తరగతి ఫలితాలు చెక్ చేసుకోండి.
- ముందుగా 8096958096 ఫోన్ నెంబర్ మీ ఫోన్లో సేవల్ చేసుకోండి.
- తరువాత 8096958096కి మీ వాట్సాప్‌లో Hi అని పంపాలి
- తర్వాత SSC Results టైప్ చేసి హాల్‌టికెట్ నంబర్ ఎంటర్ చేయాలి.
- మీ వివరాలు, హాల్ టికెట్ సరిగ్గా ఉన్నట్లయితే వెంటనే స్క్రీన్‌పై ఫలితం కనిపిస్తుంది

# రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**కరీంనగర్, ఏప్రిల్ 28:**
కరీంనగర్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వేసవి కాలంలో తాగునీటి సమస్యలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండలంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో ప్రస్తుత పరిస్థితులపై ఆయన సమగ్రంగా చర్చించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్డీవో శ్రీధర్, ఆర్డీవో రమేష్ బాబు పాల్గొన్నారు. మండల స్థాయిలో జరుగుతున్న పనుల పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ధాన్యం తరలింపుకు వాహనాల కొరత లేకుండా చూడాలని, బస్తాల సరఫరా సకాలంలో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కొనుగోలు పూర్తైన వెంటనే రైతులకు చెల్లింపులు జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. మొదటి విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఇళ్లకు గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని మంత్రి పేర్కొన్నారు. నీటి సరఫరా వ్యవస్థలను పర్యవేక్షిస్తూ ప్రజలకు నిరంతర సరఫరా అందేలా చూడాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

# కవిత వ్యాఖ్యలను ఖండించిన దానం నాగేందర్

**, హైదరాబాద్, ఏప్రిల్ 28:**
రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని చేసిన వ్యాఖ్యలను ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఖండించారు. తెలంగాణలో ప్రజా పాలన సమర్థవంతంగా కొనసాగుతోందని, ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వంపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని తెలిపారు. కవిత చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాజకీయ విమర్శలు చేయడంలో హద్దులు పాటించాలని సూచించారు. వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం సముచితం కాదని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. తల్లిదండ్రులను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని దానం నాగేందర్ చెప్పారు. సొంత తండ్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని సూచించారు. కుటుంబ విలువలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల కోసం కష్టపడుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకు 18 గంటలు పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వంపై విమర్శలు చేయాలంటే వాస్తవాల ఆధారంగా చేయాలని సూచించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం ముందంజలో ఉందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని దానం నాగేందర్ స్పష్టం చేశారు.

# సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించిన ముఖ్యమంత్రి

**, విశాఖపట్నం, ఏప్రిల్ 28:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించారు. ఆలయంలో సంప్రదాయం ప్రకారం కప్ప స్తంభం వద్ద మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం అనంతరం దేవస్థాన అర్చకులు ముఖ్యమంత్రికి వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్వామివారిని ప్రార్థించి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, వంగలపూడి అనిత కూడా హాజరయ్యారు. అదేవిధంగా ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, గణబాబు తదితర ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ పరిసరాల్లో భక్తులతో కలిసి వారు దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహించారు. అధికారులు, దేవస్థాన సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం సజావుగా కొనసాగింది. సింహాచలం దేవస్థానం రాష్ట్రంలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి దర్శనంతో భక్తుల్లో ఆనందం వ్యక్తమైంది.



# మాజీ మావోయిస్టులకు కొత్త జీవితం



ప్రత్యేక శిక్షణ అందించారు.

**- పర్యాటకులకు మార్గదర్శకులుగా సేవలు**
తొలి విడతలో ఎంపికైన 20 మంది గిరిజన యువత ప్రధానంగా భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాల్లో విధులు నిర్వహించనున్నారు. స్థానిక సంస్కృతి, చరిత్ర గురించి పర్యాటకులకు వివరించడంతో పాటు అటవీ నియమాలను పాటించేలా అవగాహన కల్పిస్తారు. అలాగే పర్యాటకులకు భద్రత కల్పించడంలో కూడా ఈ గిరిదర్శకులు కీలక పాత్ర పోషిస్తారని అధికారులు తెలిపారు. ప్రత్యేక యూనిఫామ్‌లతో విధులు నిర్వహించే వీరు పర్యాటక రంగానికి కొత్త ఆకర్షణగా నిలవనున్నారు.

**- అభివృద్ధి దిశగా కీలక అడుగు**
గతంలో తీవ్రవాద ప్రభావం ఉన్న ప్రాంతాల్లో అభివృద్ధిని వేగవంతం చేయడమే కాకుండా గిరిజన యువతను సమాజంలో భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రభుత్వం తెలిపింది. ఒకప్పుడు మావోయిస్టులకు దారి చూపిన యువకులు ఇకపై పర్యాటకులకు మార్గదర్శకులుగా మారడం ప్రత్యేకతగా నిలుస్తోంది.
ఈ సందర్భంగా గిరిదర్శకులకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో ఆరు నెలల పాటు సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. శిక్షణ కాలంలో వారికి స్కాలర్‌షిప్ అందించాలన్నారు. సమాజంలో ప్రధాన ప్రవాహంలోకి గిరిజన యువతను తీసుకువచ్చే దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సానుకూల ఫలితాలు ఇస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కీలకం

**, హైదరాబాద్, ఏప్రిల్ 28:**
రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అత్యంత అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మీర్ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ పరిధిలో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ఆయన భూమిపూజ నిర్వహించారు. ఇదే సందర్భంగా గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసి, మల్కాజిగిరి కమిషనరేట్ భవనం, ఆక్టోపస్ పరిపాలనా బ్లాక్, కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దాలంటే సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.

**- అభివృద్ధి ఫలాలు అందరికీ**
ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తమ గ్రామాలను చేర్చాలని కోరుతున్న ప్రాంతాల ప్రజలకు గ్రామసభలు నిర్వహించి తీర్మానాలు పంపాలని సూచించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ ప్రాంతాన్ని పెట్టుబడులకు అనువైన కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించామని తెలిపారు. జూన్ 2 నాటికి ఫ్యూచర్ సిటీ కార్యాలయం నిర్మాణాన్ని పూర్తి చేసి అక్కడి నుంచే కార్యకలాపాలు ప్రారంభిస్తామని వెల్లడించారు.

**- మౌలిక వసతుల విస్తరణ**
హైదరాబాద్‌లో గతంలో ప్రతిపాదించిన హైటెక్ సిటీ, అవుటర్ రింగ్ రోడ్, అంతర్జాతీయ విమానాశ్రయం లాంటి ప్రాజెక్టులు విజయవంతమైనట్లు గుర్తుచేశారు. ఫ్యూచర్ సిటీలో బుల్లెట్ ట్రైన్ హబ్, మెట్రో రైలు, భారీ బస్ టర్మినల్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. భూములు ఇచ్చే ప్రజలకు తగిన పరిహారం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా శిక్షణ అందిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి కోసం భూములు ఇచ్చే వారిని గౌరవించాలని అధికారులకు సూచించారు.

**- మావోయిస్టులకు పిలుపు**
అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలని సీఎం పిలుపునిచ్చారు. ముఖ్యంగా అగ్రనేత గణపతి ఆరోగ్యం బాగోలేదని సమాచారం ఉందని, లొంగిపోతే అవసరమైన వైద్యం, భద్రత కల్పిస్తామని తెలిపారు.
ఇప్పటికే 2024 నుంచి 800 మందికి పైగా నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలిసినట్లు వెల్లడించారు. వారిని ఆర్థికంగా ఆదుకుని అభివృద్ధిలో భాగస్వాములను చేస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు అయితేనే నిజమైన ప్రగతి సాధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# టీనేజ్ బాలికలకు సైకిల్ రైడింగ్ శిక్షణ ప్రారంభం

కామారెడ్డి, ఏప్రిల్ 28:
టీనేజ్ బాలికల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్నేహ సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా సైకిల్ రైడింగ్ శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల బాలికలకు ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భవిష్యత్తులో బాలికలు స్వతంత్రంగా ప్రయాణించేందుకు, బైక్ రైడింగ్ నేర్చుకునేందుకు ఇది తొలి అడుగుగా ఉపయోగపడుతుందని అన్నారు. సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సమ్మర్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా లైఫ్ స్కిల్స్, ప్రాక్టికల్ నైపుణ్యాలను బాలికలకు బోధిస్తున్నట్లు పేర్కొన్నారు. సైకిల్ రైడింగ్ శిక్షణతో పాటు బాలికల్లో ధైర్యం, ఆత్మస్థైర్యం పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. గ్రామ గ్రామాన ఈ తరహా శిక్షణ కార్యక్రమాలను విస్తరించాలని అధికారులకు సూచించారు. ఇదే కార్యక్రమంలో భాగంగా 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమాన్ని కూడా మంత్రి ప్రారంభించారు. ఈ పథకం ద్వారా మహిళలకు అక్షరాస్యత కల్పిస్తూ చదవడం, రాయడం నేర్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షల మహిళలకు విద్యాబోధన అందిస్తున్నట్లు వెల్లడించారు. మహిళల సాధికారతకు విద్య అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. ప్రతి మహిళ అక్షరాస్యురాలిగా మారితే కుటుంబం, సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క స్వయంగా మహిళలతో కలిసి అక్షరాలు దిద్దించి, వారిలో ఉత్సాహాన్ని నింపారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలు మహిళలు, బాలికల భవిష్యత్తును మరింత బలోపేతం చేస్తాయని ఆమె పేర్కొన్నారు.



# విశాఖలో గూగుల్ ఏఐ డేటా హబ్ శంకుస్థాపన

**విశాఖపట్నం, ఏప్రిల్ 28:**
విశాఖపట్నంలో ప్రతిష్ఠాత్మక గూగుల్ ఏఐ డేటా హబ్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని భావిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ఈ డేటా హబ్ కీలక మైలురాయిగా నిలవనుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేంద్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాష్ట్ర భవిష్యత్తుపై విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్, మంత్రి నారా లోకేశ్ కార్యదక్షత కలిసి విశాఖను ప్రపంచ ఐటీ పటంలో అగ్రస్థానానికి తీసుకెళ్తాయని అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రపంచస్థాయి నిపుణులను ఆకర్షించే సామర్థ్యం కలిగిందని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయుడు గతంలో నిర్మించిన సైబర్ టవర్స్ ఐటీ రంగానికి బలమైన పునాది వేసాయని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు విశాఖలో నిర్మిస్తున్న ఏఐ డేటా హబ్ రాష్ట్రానికి కొత్త గుర్తింపును తెస్తుందని అన్నారు. నారా లోకేశ్ సమస్యలను సమర్థంగా పరిష్కరించే తీరు యువ నాయకులకు ఆదర్శమని ప్రశంసించారు. అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ ఏఐ టెక్నాలజీ భవిష్యత్తులో విద్య, వైద్యం, వ్యవసాయం, ఏరోస్పేస్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని తెలిపారు. గూగుల్ క్లౌడ్ ఆధారిత ఏఐ హబ్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ వేగంగా ముందుకు సాగుతోందని ఆయన చెప్పారు. మొబైల్ తయారీ, ఎగుమతుల్లో దేశం ప్రగతి సాధించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో డేటా సెంటర్లకు అవసరమైన సర్వర్లు, చిప్‌లను దేశంలోనే తయారు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. రైల్వే రంగంలో కూడా ఆంధ్రప్రదేశ్‌కు భారీగా నిధులు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా హబ్ నిర్మాణం పూర్తయితే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వస్తుందని, ఐటీ రంగంలో మరింత పురోగతి సాధిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.






## నిర్వాసితులకు అన్ని సౌకర్యాలు కల్పించి ఫిబ్రవరి కల్లా ఖాళీ చేయిస్తాం ఎవ్వరూ అధైర్య పడవద్దు హోర్హులైన వారందరికీ న్యాయం చేస్తాం చింతూరు ఐటీడీఏ పీవో, ఆర్ అండ్ ఆర్ ప్రత్యేక అధికారి శుభం నోక్వాల్

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రియల్ 28:**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు వచ్చే ఏడాది ఫిబ్రవరి కల్లా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేసి పునరావాస కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అప్పటికల్ల ఖాళీ చేయిస్తామని చింతూరు ఐటీడీఏ పీవో శుభం నోక్వల్ చెప్పారు. గిరిజనులకు ఇళ్లు నిర్మిస్తామని, 41.15 1 బి కాంటూరు లోని 32 గ్రామాల ప్రజలకు పునరావాసం పరిహారాలు అమలు చేయడం జరుగుతుందని ,గిరజనేతురుల నిర్వాసితులకు ఇల్లు నిర్మించుకు నేందుకు రూ 3.54 లక్షలు చెల్లిస్తామని ఇచ్చిన చోట నిర్వాసితులు ఇల్లు నిర్మించు కోకుంటే ఇచ్చిన నగదును రికవరీ చేస్తామని చెప్పారు. వి ఆర్ పురం మండల వాసులు ఈ నెల 30 కల్లా మూడు ఆప్షన్స్



లో ఏదో ఒకటి ఎంచుకోవాలని అప్పుడే పునరావాసానికి ఎంత భూమి కావాలో తెలుస్తుందని, వారు తిరువూరు దగ్గర కోరుకున్నారని అక్కడే భూ సేకరణ చేసి ప్లాట్స్ కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఎస్ ఎంత భూమి కావాలో తెలుసు కోవడానికి ఆప్షన్స్ ఇవ్వాలని మధ్య వర్తుల మాటలు నమ్మి మోసపోవద్దని పీవో చెప్పారు. కూనవరం,చింతూరు మండలాలు గిరజనేతురుల తాడ్వాయి ఇచ్చిన నిర్వాసితులకు లే అవుట్ వేసి త్వరలో లాటరీ పద్ధతిలో ప్లాట్స్ కేటాయిస్తామని, అప్పుడే నగదు జమ చేస్తామని చెప్పారు. 41.15 1ఏ లో ఉన్నా 21 గ్రామాల్లో నిర్వాసితులను మరో రెండు నెలల్లో పునరావాస కేంద్రాలకు తరలిస్తామని స్పష్టం చేశారు. నిర్వాసితులకు ఏ సమస్యలు ఉన్నా నేరుగా నా కార్యాలయానికి కలవాలని అందరికీ న్యాయం చేసేందుకు అందు బాటులో ఉంటాను అని వెల్లడించారు.

# మే 6 న మెగా జాబ్ డ్రైవ్ నిర్వహణ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- 57 సంస్థలతో 1,799 ఉద్యోగ అవకాశాలు అందుబాటులో

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఏప్రిల్ 28:**పెద్దపల్లి జిల్లా యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు జిల్లా పరిపాలన యంత్రాంగం, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్ ) మరియు జిల్లా ఉపాధి ఀ శిక్షణ విభాగం (డీట్ ) సంయుక్తంగా మే 6న మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.ఈ జాబ్ డ్రైవ్‌లో మొత్తం 57 సంస్థలు పాల్గొనగా, సుమారు 1,799 ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. టెలికాం ఀ కమ్యూనికేషన్, కస్టమర్ సపోర్ట్ ఀ ద్రీూా, సేల్స్ ఀ మార్కెటింగ్, డిజిటల్ సర్వీసెస్, ఫీల్డ్ ఆపరేషన్స్ వంటి విభిన్న రంగాల్లో అవకాశాలు అందుబాటులో ఉంటాయని



పేర్కొన్నారు.జిల్లా యువతను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, వారికి నేరుగా ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. టాస్క్ మరియు డీట్ ద్వారా శిక్షణ పొందిన అనేక మంది యువత ఇప్పటికే ఇలాంటి జాబ్ డ్రైవ్‌ల ద్వారా ఉద్యోగాలు సాధించి మంచి స్థాయికి చేరుకున్నారని తెలిపారు.ఎస్ ఎస్ సి , ఇంటర్మీడియట్, ఐటిఐ , డిప్లొమా, డిగ్రీ, ఫార్మసీ, ఇంజనీరింగ్, ఎంబీఏ వంటి అర్హతలు కలిగిన యువకులు, యువతులు ఈ మెగా జాబ్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ బయోడేటా (రెజ్యూమ్)తో హాజరుకావడంతో పాటు, ఐజుజు పోర్టల్‌లో నమోదు చేసుకుని దరఖాస్తు చేయాలని సూచించారు. యువత ఉపాధి పొందడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా, జిల్లా సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ దిశగా జిల్లా పరిపాలన యంత్రాంగం పూర్తి మద్దతు అందిస్తుందని తెలిపారు.

# గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు

- ప్రభుత్వ విప్ విజయరామణారావు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 28**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రైతు సమస్యలపై రాజీ లేదు ప్రతి గింజ కొనుగోలు చేసి, వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తాం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి, రాగినేడు, కూరమపల్లి, అందుగుల పల్లి, దేవునిపల్లి, రంగాపూర్, గౌరెడ్డిపేట, ముత్తారం, హన్మంతునిపేట, చీకురాయి గ్రామాల్లో సింగిల్ విండో మరియు హేచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు అనంతరం పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామంలో 30 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొనుగోలు కేంద్రాల్లో "కటింగులు" పేరిట రైతుల ధాన్యాన్ని అన్యాయంగా కోత పెట్టి దోపిడీ చేశారని విమర్శించారు. కష్టపడి పండించిన పంటకు న్యాయం జరగక రైతులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు.రైతు సమస్యల విషయంలో తాను ఎప్పుడూ రాజీ పడనని స్పష్టం చేసిన ఆయన, పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి రైతు తనను "రైతు బిడ్డ"గా భావించడం ఆనందంగా ఉందన్నారు. రైతుల విశ్వాసం తనపై ఉందని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తున్నానని



పేర్కొన్నారు.ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ అందించిన చరిత్ర కలిగిందని తెలిపారు. రైతు భరోసా పథకంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని సూచిస్తూ, విడతల వారీగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నదని చెప్పారు.కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఒకటి రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో రైతులు డబ్బుల కోసం రోజులు తరబడి వేచి ఉండాల్సి వచ్చిందని అన్నారు.రైతులు వరి పంటపై మాత్రమే ఆధారపడకుండా పంటల మార్పిడి పద్ధతులను అవలంబించాలని, సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా భూసారాన్ని పెంచాలని



సూచించారు.పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ఇంటింటికి ఇసుక సరఫరాను సులభతరం చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, సింగిల్ విండో అధికారులు నూగిల్ల మల్లయ్య, కూర మల్లారెడ్డి, అరె సంతోష్, కట్కూరి సుధాకర్ రెడ్డి, బండారు రామూర్తి, గుజ్జుల కుమార్, గంట రమేష్, సందవేనా రాజేందర్, అర్కూటి సంతోష్, ప్రమేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు కూడా హాజరయ్యారు.

# దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి....

**దుబ్బాక నియోజకవర్గం ప్రజావాణి ఏప్రిల్ 28**దుబ్బాక ప్రాంతీయ 100 పడగల ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో దుబ్బాక శాసనసభ్యులు శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, రోగులకు అందుతున్న సదుపాయాలపై ఎమ్మెల్యే గారు డాక్టర్లు, సిబ్బందితో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని డాక్టర్లను ఆదేశించారు.ఆసుపత్రిలో మౌలిక వసతులు ఎల్లప్పుడూ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రోగులకు అవసరమైన మందులు సరైన సమయం లో అందుబాటులో ఉండాలని, ఎటువంటి ఇబ్బందులు కలగకుం డా వైద్య సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని తెలిపారు.డాక్టర్ల పనితీరును పరిశీలించిన ఎమ్మెల్యే గారు అత్యవసర పరిస్థితుల్లో 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.ప్రజలకు అత్యవసర సమయంలో వెంటనే వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ఆసుపత్రుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలు



అధికంగా జరిగే విధంగా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని డాక్టర్లను కోరారు.సాధారణ ప్రసవాలపై ప్రజల్లో నమ్మకం పెంచి, తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అలాగే ఆసుపత్రిలో డెంటల్ సర్జన్ అందుబాటులో ఉన్నందున పంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని



ఎమ్మెల్యే గారు సూచించారు. ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా నూతనఫర్నిచర్ కొనుగోలుకు ఎమ్మెల్యే గారు ఆమోదం తెలిపారు. ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి దుబ్బాక ప్రభుత్వాసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని డాక్టర్లకు సూచించారు.

# ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే ను జయప్రదం చేయండి.

- వాడ వాడలా ఎర్రజెండాలను ఎగురవేయండి.
- పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 28** ప్రపంచ కార్మికుల పర్వ దినం మే – డే ను జయప్రదం చేయాలని, మండలం లోని అన్ని గ్రామాలలో ఎర్రజెండాలను ఎగుర వేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, పార్టీ శ్రేణులకు,కార్మికులకు పిలుపునిచ్చారు.గరిడేపల్లి మండలంలో ఈ రోజు సిపిఐ మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాలలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల కార్మికులు, సిపిఐ కార్యకర్తలు, ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను వాడ వాడలా గ్రామ గ్రామాన ఎర్రజెండాలు జెండాలని ఎగరవేసి మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య ఏఐటీయూసీ జిల్లా నాయకులు త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు,యడ్ల అంజిరెడ్డి,కుందూరు వెంకటరెడ్డి, చేవ్వా వెంకన్న, మామిడి శ్రీను, పోకల ఆంజనేయులు, పందిరి నాగయ్య,ప్రతాని సైదులు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు పంగ సైదులు, మెండే లింగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తాళ్ల తిరపయ్య, వేశాల ఆంజనేయులు,గోవిందు,నబిసాహెబ్, తదితరులు పాల్గొన్నారు




## జె కె ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జమాల్ ఖాన్ ఇంటి సామాగ్రి వితరణ




**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్ 28:**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కాచవరం గ్రామపంచాయతీ కాచవరం గ్రామంలో సూదిపక వెంకన్న ఇల్లు కూలిపోవడంతో ఈ విషయం తెలుసుకున జై కే ట్రస్టు చైర్మన్ చింతూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జమాల్ ఖాన్ గారు నేనున్నాను అంటూ ముందుకు వచ్చి ఆ కుటుంబం నికి ఇంటికి సరిపోను పైపులు రేకులు ఇచ్చి ఆదుకున్న ఆప్త బంధువుడు జమాల్ ఖాన్ గారు పేదలకి ఏం జరిగినా నేనున్నానంటూ ముందుకు వచ్చి అన్ని సహాయాలు చేస్తున్న మన జామలఖాన్ గారు నిండు నూరేళ్లు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు గడేసుల ప్రేమ్ చందు నాయకులు కొక్కిరేణి ఆదినారాయణ ఎస్టీ సెల్ అధ్యక్షులు కరక సర్వేశ్వరరావు మార్కెట్ కమిటీ సభ్యులు సల్మాన్ రాజు జె.కె ట్రస్టు సభ్యులు అజీజ్ బాబు తదితరులు పాల్గొన్నారు

# కూనవరం గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్ 28:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం కూనవరం గ్రామంలోని పౌర గ్రంథాలయ శాఖ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శాఖ గ్రంథాలయం కూనవరం వేసవి విజ్ఞాన తరగతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టినటు వంటి వేసవి సెలవుల్లో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు పిల్లలకు విజ్ఞానం నైపుణ్యత సృజనాత్మకతను పెంపొందించ దానికి గ్రంథాలయ శాఖ ద్వారా కథలు కథనాలు పిల్లలకు సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యాథమెటిక్స్ జనరల్ నాలెడ్జ్ ఈ వేసవి సెలవులు 28. 4.26 నుండ



ి 06.06.2026 వరకు పోలవరం లోని ప్రతి విద్యార్థి సద్వినియోగ పరుచుకోవాలి అలాగే పిల్లల తల్లిదండ్రులు ఎండ తీవ్రతను గ్రహించి ఆరు బయట పిల్లలు ఆడకుండా గ్రంథాలయానికి ఆవరణంలో పంపించినట్లయితే వారికి ఎంతో విద్య నైపుణ్యం పెంచే కార్యక్రమాలు గ్రంథాలయ శాఖలో నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలోని కూనవరం గ్రంథాలయ శాఖ నిర్వాహ కులు గ్రంథాలయ చైర్మన్ నోముల వెంకటస్వామి మాస్టర్ గ్రంథాలయ ఉప చైర్మన్ ఎచ్చు రవి కమిటీ మెంబర్స్ జనసేన పార్టీ అధ్యక్షులు దాసరి నరేంద్ర సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని పిల్లల భవిష్యత్తు తరాల్లో విద్య నైపుణ్యం పెంపొందాలని ప్రోత్సహించడం జరిగింది

# అనాథ చిన్నారులకు పూర్వ విద్యార్థుల భరోసా



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 28:** మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన యూసఫ్ ఇటీవల గుండెపోటుతో మరణించగా, అతని కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ఈ విషయం తెలుసుకున్న పొనుగోడుకు చెందిన 2011–2012 విద్యోదయ పాఠశాల పూర్వ విద్యార్థులు మరియు చౌటుప్పల్ ఫార్మా కంపెనీ ఉద్యోగులు మరియు వీళ్లతో కలిసి తిరిగే మిత్రులు అందరూ కలిసి మానవత్వం చాటుకున్నారు. తమ వంతు సాయంగా సేకరించిన 10 వేల రూపాయలను యూసఫ్ పిల్లల భవిష్యత్తు కోసం వారి పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. ఈ కార్యక్రమంలో బత్తిని మహేష్, గుడిపూరి ప్రసాద్, అనిల్, ఉదయ్, బత్తిని పవన్, బత్తిని వేణు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన నేలకొండపల్లి ఎస్సై సంతోష్ గ్రామ సర్పంచ్ బోయిన వేణు

**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి ఏప్రిల్ 28:** పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నేలకొండపల్లి ఎస్సై సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామ సర్పంచ్ బోయిన వేణు తో కలిసి ప్రారంభించారు. వేసవి కాలం.దృష్ట్యా తీవ్రమైన ఉష్ణోగ్రతల ప్రభావం గా గ్రామ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండాలని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన యువత ను ప్రశంసించి అనంతరం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్ బోయన రేణుకా రావు సూరేపల్లి ప్రభాకర్ లింగం వేణు ఉదయ్ కిరణ్ బ్రహ్మం యేసు రత్నం గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ హాయంలోనే గ్రామాల అభివృద్ధి : కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 28:**కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి అన్నారు. గత పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ లను గ్రామ సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ నాయక్ తో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ సర్పంచ్ బాణోతు మంగతి సైదానాయక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సురభి సైదులు, ఉప సర్పంచ్ గౌతమి సుధాకర్, వార్డు సభ్యులు జలేంధర్, జయరాం, ఝాన్సీ, గ్రామ పెద్దలు బాలు,భంగి,దేవ్లా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బుధవారం ,
ఏప్రిల్ 29, 2026
మన సమస్య ప్రజావాణి తెలుగు డైలీ



# తెర సాంస్కృతిక కళామండలి 33వ వార్షికోత్సవంలో దద్దరిల్లిన డప్పుల దరువు



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 28:** కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో తెర 33వ వార్షికోత్సవ సందర్భంగా వేముల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి సతీష్ మ్యూజిక్ అకాడమీ డప్పుల బృందం అదిరిపోయే డప్పుల దరువులతో మైమరపించే విన్యాసాలతో ప్రదర్శన ప్రముఖులను కళా అభిమానులను ఆకట్టుకున్నారు.స్వరదీపం స్వరాల సృష్టి కర్త రాగాల రారాజు సంగీత దర్శకులు భీమ్స్ సిసిరోలియో,మట్టి మనుషులు విచ్చు గొంతుక పాటల పుట్టిన ఈ కాలపు వేమన విలక్షణ రచయిత ప్రజానాట్యమండలి సీనియర్ కవి గాయకులు చింతల యాదగిరి, తెలుగు సినిమా హీరో జెమిని సురేష్,బహుజన ఉద్యమ కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరిశంకర్, కళాశ్రీ భిక్షు నాయక్ పలువురు డప్పుల బృందానికి అభినందనలు తెలిపారు. ఈ ప్రదర్శనలో కల్పనా, నాగమణి, అపర్ణ, వీరబాబు, అనురాధ, గంగ, రాణి, శోభన్, సంధ్య, మార్త, అనిత, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గారకుంట తండా గ్రామం గరడేపల్లీ మండలములో కృషి విజ్ఞాన్ కేంద్రం ద్వారా కుట్టుమిషన్లు సెంటర్ ను యువతులకు, మహిళలకు రెండు నెలల శిక్షణ కార్యక్రమంను ప్రారంభించిన కేవీకే శాస్త్రవేత్తలు. సర్పంచ్ అరుణ





గారకుంట తండా గ్రామం గరడేపల్లీ మండలములో కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా మహిళలకు, యువతులకు రెండు నెలల కుట్టుశిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్. సుగంది సర్పంచ్ అరుణ రమేష్ నాయక్ ప్రారంభించినారు. యువతులు, మహిళలను ఉద్దేశించి కుట్టు మిషన్లతో దుస్తుల తయారీలో తగు వృత్తి నైపుణ్య శిక్షణ ను మాస్టర్ ట్రైనర్ ద్వార వివిధ రకాల దుస్తులను కుట్టడం నేర్చు కొనేల ప్రాక్టికల్ శిక్షణ ను ఇస్తున్నామని తదుపరి బ్యాంకుల ద్వార రుణ సదుపాయం పొందటానికి కూడ అవగాహన కల్పిస్తూ తోడ్పాటు అందిస్తామని ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మహిళలు స్వయం ఉపాధి పొందాలని సూచించారు. విస్తరణ విభాగం శాస్త్రవేత్త పి . అక్షయ్ యువతులు మరియు గృహిణులు వారియొక్క కాళీ సమయంలో దుస్తులను కుట్టుకుని దుస్తుల తయారీ ద్వారా ఖర్చులను ఆదా చేసుకోవచ్చని మరియు దీని ద్వారా స్వయం ఉపాధిని కూడా పొందవచ్చని ఈ అవకాశాన్ని యువతులు సద్వినియోగం చేసుకుంటారని తెలియజేశారు. మరియు గ్రామ సర్పంచ్, నరేందర్ నాయక్ యువ కార్యకర్త, పాల్గొన్నారు. మరియు యువతులకు టైలరింగ్ కిట్లు పంపిణీ చేశారు.

# యుద్ధం పేరుతో ఇంధన కొరత సృష్టిస్తున్న వ్యాపారులు

- నల్లగట్టు శ్రీనివాస్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని విమర్శ.



**తిరుమలాయపాలెం,ప్రజావాణి, ఏప్రిల్ 28:** మండలంలో పెట్రోల్, డీజిల్ కొరతపై బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులను కారణంగా చూపుతూ కొంతమంది పెట్రోల్ బంక్ యజమానులు ఉద్దేశపూర్వకంగా ఇంధన కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు.కాకరవాయి, బీరోలు, పిండిప్రోలు, తిరుమలాయ పాలెం, సుబ్లేడు, మాదిరిపురం ప్రాంతాల్లోని పలు బంకుల్లో ఇంధనం అందుబాటులో ఉన్నప్పటికీ "నో స్టాక్" బోర్డులు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించేందుకే ఈ చర్యలు చేపడుతున్నారని అన్నారు.ఇంధన కొరత కారణంగా వాహనదారులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆటో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్యపై స్థానిక అధికారుల నిర్లక్ష్యం ప్రజల్లో ఆగ్రహానికి దారితీస్తోందని తెలిపారు.ఖమ్మం జిల్లా మంత్రులు వెంటనే జోక్యం చేసుకుని ఇంధన సరఫరాను సజావుగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నిబంధనలు ఉల్లంఘిస్తున్న పెట్రోల్ బంకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని కోరారు.

# బిఆర్ఎస్‌పై విమర్శలు చేసే నైతిక అర్హత సీఎం కు ఉందా..?

- ఎన్నికల హామీలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం.
- తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే అబద్ధపు ఆరోపణలు.
- ప్రభుత్వం పై మండిపడ్డ కంచర్ల రవి గౌడ్.



**సిరిసిల్ల /ప్రజావాణి :**బిఆర్ఎస్ పార్టీపై ముఖ్యమంత్రి చేసిన విమర్శలు రాజకీయ దివాళతనానికి నిదర్శనమని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.... ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు బిఆర్ఎస్‌పై అబద్ధ ఆరోపణలు చేస్తోందని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో చరిత్ర సృష్టించిన బిఆర్ఎస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు ముఖ్యమంత్రికి లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు.ప్రజల కోసం పుట్టిన పార్టీని కించపరచడం ద్వారా ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానిస్తున్నారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, అందుకే ప్రజల దృష్టి మళ్లించేందుకు బిఆర్ఎస్‌పై దాడులు చేస్తోందని విమర్శించారు.ఇటువంటి రాజకీయాలకు ప్రజలు సరైన సమయంలో గట్టి తీర్పు ఇస్తారని హెచ్చరించిన ఆయన, బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ తెలంగాణ ప్రజల పక్షాన నిలుస్తుందని, ప్రజల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె., అప్రోచ్, ఆరేల్లి వినయ్ కుమార్, శ్రీనివాస్, సాయి, శ్రీకర్, వినయ్, నరేష్, రాము, యశ్వంత్, దామోదర్, అనిల్, భాను తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక నియోజకవర్గం ప్రజావాణి28 ఏప్రిల్** దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా చేగుంట మండలం కొత్త వాల్య తండాలో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, తండా అభివృద్ధిని వేగవంతం చేయడం లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో ఎమ్మెల్యే ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండాలో నెలకొన్న పలు సమస్యలను గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ముఖ్యంగా గ్రామంలో కొనసాగుతున్న డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను



ఆదేశించారు.అలాగే గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతి మౌలిక వసతిని కల్పించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.తండాల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమైందని, గ్రామీణ ప్రాంతాల పురోగతికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల అభివృద్ధి ద్వారానే గ్రామాల రూపురేఖలు మారుతాయని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేగుంట మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు,బి.కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రామకృష్ణారెడ్డి రాజిరెడ్డి, చేగుంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, పట్నం తానీషా, యాదగిరి,అలీ స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు,పార్టీ నాయకులు,అధికారులు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి..

- సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపు...

**చిలుకూరు ఏప్రిల్ 28(ప్రజావాణి):**ప్రపంచ కార్మికుల పండుగ రోజు అయిన మే 1న మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం చిలుకూరు మండల కేంద్రంలో మండల పార్టీ కార్యాలయం డివిఎన్ భవనంలో కస్తూరి సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1881లో అమెరికా నడిబొడ్డున చికాకో నగరంలో లక్షలాది మంది కార్మికులు ప్రాణాలర్పించి రక్తం చిందించి



సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను హరించి వేస్తూ 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా విభజించి 12 గంటలు పనిని పొడిగిస్తూ కార్మికుల శ్రమను దోపిడీకి తెరలేపారని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులను పెంచి పోషిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న మతతత్వ బిజెపి పార్టీని గద్దె దిగేవరకు పోరాడాలని అన్నారు. రాజకీయ పార్టీల పేరుతో సంఘాలను విడదీస్తూ వారి పబ్బం గడుపుతున్నారని కార్మికులంతా వారి కుట్రలను పసిగట్టి అన్ని సంఘాలు, సంఘటితమై తమ హక్కులు సాధన కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చిలుకూరు మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎస్ కె సాయిబెల్లి, కే వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేమిడాల రాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరి కొండలు, శీలవేరి ఆంజనేయులు తాలూరి వెంకటయ్య, దొడ్డ నాగేశ్వరావు, కస్తూరి సత్యం, అలివేలు, పెద్ద మల్లయ్య, కోదరీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా నడుస్తున్న కాకరవాయి శ్రీరామ విద్యాలయం మూసివేత

- ప్రభుత్వ ఆదేశాలతో చర్యలు తీసుకున్న విద్యాశాఖ అధికారులు.
- ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన విద్యాసంస్థపై చర్య.
- రికార్డులు స్వాధీనం... పాఠశాల తక్షణ మూసివేత.
- విద్యాశాఖ హెచ్చరికలు... అక్రమాలపై కఠిన చర్యలు.






**తిరుమలాయపాలెం, ప్రజావాణి, ఏప్రిల్ 28:**తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో అనుమతి లేకుండా నడుస్తున్న శ్రీరామ విద్యాలయంపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) శ్రీ ఎం. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలను మూసివేయించడం జరిగింది.వివరాల ప్రకారం, సంబంధిత పాఠశాల అనుమతులు లేకుండా నడుస్తున్నట్లు అధికారులకు సమాచారం అందడంతో వెంటనే పరిశీలన చేపట్టారు. పరిశీలనలో పాఠశాల ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలపై చర్యలు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు పాఠశాలలోని అన్ని రికార్డులు, అడ్మిషన్ వివరాలు, ఇతర సంబంధిత పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. రికార్డుల హ్యాండ్ ఓవర్ ప్రక్రియను పూర్తిచేసి, పాఠశాలను తక్షణమే మూసివేశారు.ఈ ఘటనతో గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నడపకూడదని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ చర్యలో స్థానిక విద్యాశాఖ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# ట్రైబల్ మ్యూజియం సందర్శించిన బీఈడీ కళాశాల విద్యార్థినిలు

**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 28):** గిరిజన బీఈడీ కళాశాలలో శిక్షణ పొందుతున్న 200 మంది విద్యార్థినిలు భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పరిచిన ట్రైబల్ మ్యూజియంని గిరిజన బి.ఎడ్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థినిలతో కలిసి సందర్శించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ దుర్గాభవాని అన్నారు. మంగళవారం రోజు బీఈడీ విద్యా ప్రణాళికలో ఒక అంశమైన ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా గిరిజనుల నేపథ్యం వారి జీవన విధానం, వారి యొక్క కళా కృతులు, వారి వృత్తులకు సంబంధమైనటువంటి అంశాలు, వారి యొక్క సాంప్రదాయాలు, తదితర అంశాలను అన్నిటిని ఒక వేదికగా రూపొందించబడినటువంటి గిరిజన మ్యూజియంను సందర్శించి, అందులోని కళాఖండాలను ఆసక్తిగా తిలకించి, అన్ని విషయాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారని అన్నారు. తరతరాలుగా గిరిజనుల జీవన విధానాన్ని ప్రతిబింబించే, గిరిజన మ్యూజియంలో ఏర్పాటు చేసినటువంటి అనేక అంశాలు విద్యార్థినిలకు అధ్యాపక బృందాన్ని ఆకట్టుకున్నాయని అన్నారు. గిరిజనుల విశిష్టత, వారికి ప్రకృతితో ఉన్నటువంటి సంబంధాల్ని కళ్ళకు కట్టినట్టు బాహ్య ప్రపంచానికి చూపించగలిగేటువంటి అద్భుతమైనటువంటి మ్యూజియాన్ని ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఏర్పాటు చేయడం అత్యంత ప్రశంసనీయమని, వారికి ఈ సందర్భంగా యావత్ గిరిజన సమాజం పక్షాన, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థులు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. బీఈడీ విద్యార్థులు వారి కోర్సులో భాగంగా ప్రతి విద్యా సంవత్సరం ఒక ఫీల్డ్ ట్రిప్ నిర్వహించాల్సి ఉందని, అందులో భాగంగానే ఈ విద్యా సంవత్సరం విద్యార్థులను గిరిజన మ్యూజియంని సందర్శింప చేసి,



గిరిజనుల నేపథ్యాన్ని ప్రతిబింబించే అనేక అంశాలు, ఒకే చోట ఉండటం అనేది ఒక మంచి విషయంగా భావించి, ఇక్కడకు తీసుకు రావడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు అవసరమైనటువంటి ఎన్నో విషయాల్ని ఈ సందర్భంగా మ్యూజియం ద్వారా విద్యార్థులు తెలుసుకోగలిగారని ఆమె అభిప్రాయపడ్డారు. పూర్తిగా గిరిజన నేపథ్యంతో ఉన్నటువంటి గిరిజన బిఈడి కళాశాల విద్యార్థులు గిరిజన మ్యూజియం సందర్శించటం ద్వారా, గిరిజనుల యొక్క జీవన విధానంతో పాటు ప్రకృతితో వారు మమేకమయ్యేటువంటి విధానాల్ని కళ్ళకు కట్టినట్లు తెలియజేసే మ్యూజియంని సందర్శించటం ఎంతో ఆనందం దాయకమని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ చొరవతో అత్యద్భుతంగా మ్యూజియం నిర్వహణ కొనసాగుతుందని, ఇది భవిష్యత్ తరాలకి మరింత మేలు చేస్తుందని, బాహ్య ప్రపంచానికి గిరిజనుల సంస్కృతి అందరికీ అర్థమయ్యేలా చేయడంలో మ్యూజియం నూటికి నూరు శాతం సత్ఫలితాలను అందిస్తుందని, ఇలాంటి ప్రయత్నం





గిరిజనుల యొక్క గొప్పతనం ప్రపంచానికి చాటినట్లు అవుతుందని ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థినిలు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం భోజన కార్యక్రమాలు ముగించుకొని, అధ్యాపకులు విద్యార్థినిలు కలిసి ఆటపాటలతో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, కోదండరాం ధనలక్ష్మి, రాంబాబు, నవీన్, హనుమంతరావు, ఉపేందర్, అరుణ, పరిహిన్, శ్రీనివాస్ బి.ఎడ్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలి. టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం

**నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు ఏప్రిల్ 28( ప్రజావాణి)** రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ. లో టి యు సి ఐ. జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గ పరిధిలో నుండి పెంట గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేసే కార్మికులు దాదాపు 29 మందికి పైగా పరిశుద్ధ పనులు చేస్తున్నారని గత ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని పెరిగిన గ్యాస్ ధరలు సరుకులు పిల్లల ఫీజులు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆరు నెలల నుంచి జీతాలు రాకపోవడంతో వారి కుటుంబాలు తీరా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని. తక్షణమే జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం వారికి జీతాలు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని పి యు సి ఐ ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వై శీనుకే వెంకటేశం శిక్షావలి. మల్లికార్జున బాబు. బుచ్చమ్మ మల్లమ్మ. తదితరులు పాల్గొన్నారు



# బాలికలు విద్యతో ముందుకు సాగాలి

- సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి.
- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 28):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో పిల్లల భద్రత వారోత్సవాల సందర్భంగా, మండల స్థాయి సమీక్ష సమావేశం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు టేకులపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ బాలికలు విద్యపై పూర్తి దృష్టి సారించి తమ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా క్రమశిక్షణతో ముందుకు సాగాలని, తమ భవిష్యత్తును సక్రమంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. వేసవి సెలవులను సృజనాత్మకంగా వినియోగిస్తూ సింగింగ్, పెయింటింగ్, డ్రాయింగ్ వంటి రంగాల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తూ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, సమయాన్ని వృథా చేయకుండా కెరీర్ అభివృద్ధి, నైపుణ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండటం ప్రతి విద్యార్థికి అవసరమని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా కిషోర బాలికల కోసం నిర్వహించిన అవగాహన సదస్సులో డ్రగ్స్ దుష్ప్రభావాలు, వ్యక్తిగత భద్రత, ఆరోగ్య పరిరక్షణ అంశాలపై వివరించారు. ఈ దశలో బాలికలు శారీరక, మానసిక మార్పులను ఎదుర్కొంటారని, అందువల్ల వారికి తగిన మార్గదర్శకత్వం, పోషకాహారం, మానసిక మద్దతు అవసరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై నిరంతర పర్యవేక్షణ వహించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బందికి మొబైల్ ఫోన్లు అందజేసి పోషణ ట్రాకింగ్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సురక్షిత బాలికల సాధనలో భాగంగా విద్య, ఆరోగ్యం, రక్షణ అంశాలపై సమగ్ర దృష్టి అవసరమని, ప్రతి బాలికకు భద్రమైన వాతావరణం కల్పించడం సమాజ బాధ్యత అని జిల్లా కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల నివారణ పై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో "బాల్య వివాహం -- బ్రతుకు ఆగం" గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం, బాల్యవివాహాలను చేసుకోబోమని, ప్రోత్సహించబోమని పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాల్యవివాహాల నిర్మూలనకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. సఖి వన్ స్టాప్ సెంటర్ మొబైల్ అవగాహన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి, ఆ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలపై అవగాహన గోడపత్రికను ఆవిష్కరించారు. పిల్లల భద్రతకు సంబంధించి అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే టోల్ ఫ్రీ నెంబర్ 1098 పోస్టర్‌ను కూడా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ నెంబర్ ద్వారా పిల్లలకు సంబంధించిన సమస్యలను వెంటనే అధికారులకు తెలియజేయవచ్చని, ప్రతి ఒక్కరూ ఈ సేవను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, తాసిల్దారు వీరభద్రం, మండల స్థాయి అధికారులు, అంగన్వాడి సిబ్బంది, వైద్యశాఖ అధికారులు, కిశోర బాలికలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 28** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమములో బాగంగా గరిడేపల్లి, గ్రామంలో గల రైతువేధీక వద్ద గౌరన గరిడేపల్లి గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమములో (ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ) వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి డాక్టర్ సుకుమార్, గౌక్టర్ శ్రీనివాసరెడ్డి పాల్గొని రైతులకు సాగు పద్దతుల గురించి సలహాలు, సూచనలు ఇప్పటం జరిగింధి. ఈ కార్ల క్రమములో భాగంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతు యూరియా మరియు ఇతర రసాయన ఎరువుల వాడకాన్ని గునీయంగా తగ్గించాలని, నేల ఆరోగ్యాన్ని కాపాడటానికి భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులని వాడాలని తెలియచేయటం జరిగింది. అధేవిధముగా మార్కెట్లో ఆధిక రేటింగ్ మరియు దిగుబడిని ఇచ్చే వ్యవసాయ విశ్వ విధ్యాలయము నుంచి వచ్చిన సన్న రకంవరి రకం వంగాధాలు BPT-5204, తెలంగాణ సోనా, KNM -- 1638 వంటి రకాలు సాగు చేసుకోవాలని తెలియ చేయటం జరిగినది. ఈ కార్యక్రమములో సర్పంచ్ మాట్లాడుతు రైతులు ఒకేరకమైన పంటను వేయకుండా పప్పు దాన్యాలు, నూనె గింజలు మరియు కూరగాయల సాగు చేసుకోని. పచ్చిరొట్ట పంటల సాగు చెపట్టటము ద్వారా నేల సారాన్ని పెంపోందించుకోవాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి ప్రియతంకుమార్, విస్తరణాధికారులు, హేమ బందు, త్రివేణి, శారధ, రైతులు, రాగిరెడ్డి చంద్రారెడ్డి కాకునూరి వెంకట్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, మేకపోతుల అఖిల్, కొలిపాక కృష్ణ, నరేందర్, రైతులు తతిధరులు పాల్గొన్నారు.,

# నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి.

- భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్




**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 28):** జిల్లాలో నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 ప్రవేశ పరీక్షను ఎలాంటి లోపాలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు కచ్చితంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం రోజు ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 3వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం 1078 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానుండగా, ఇందుకోసం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సింగరేణి ఉమెన్స్ కళాశాల, శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల, నవభారత్ ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ఎదురుగా గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు అభ్యర్థులను ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, భద్రతా తనిఖీల దృష్ట్యా అభ్యర్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు పైన తప్పనిసరిగా ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో అతికించుకోవాలని, అదనంగా మరో ఫోటోతో పాటు తాజా ఫోటో ఉన్న గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పర్సులు, వాచీలు, బెల్టు, చైన్లు, ఇయర్ రింగ్స్, బ్యాంగిల్స్, రింగులు వంటి వస్తువులు అనుమతించబడవని స్పష్టం చేశారు. అభ్యర్థులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163(బి) అమలు చేయాలని, కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని, ప్రశ్నాపత్రాల రవాణా, పరీక్ష అనంతరం జవాబు పత్రాల భద్రత కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు ఏర్పాటు చేసి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. పరీక్షా రోజున విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా కల్పించేందుకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ పరీక్ష విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైనదని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, పాల్వంచ సీఐ సతీష్, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, కలెక్టరేట్ సూపరెంటెంట్ వెంకటేశ్వర్లు, నీట్ పరీక్ష ఇంచార్జ్ ప్రసాద్, పరీక్షా కేంద్రాల సూపరింటెంట్లు, తాసిల్దారులు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు సాధించాలి

- రైతులకు అవగాహన కల్పించిన మండల వ్యవసాయ అధికారి అనూష



**ముస్తాబాద్ / ప్రజావాణి**ముస్తాబాద్ మండలం లోని బనకల్ గ్రామంలో రైతులకు సేంద్రియ ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి అనూష నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సేంద్రియ ఎరువుల ప్రాధాన్యత, తయారీ విధానం, వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను విపులంగా వివరించారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి సారవంతత తగ్గిపోతుందని, సేంద్రియ ఎరువులు వాడటం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పంట దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. పశువుల ఎరువు, జీవామృతం, ఘన జీవామృతం, కంపోస్ట్ వంటి సేంద్రియ ఎరువులను రైతులు తమ పొలాల్లో ఉపయోగించాలని సూచించారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ క్లస్టర్ అధికారి హరీష్ మాట్లాడుతూ రైతులకు ఆయిల్ ఫామ్ సాగు ప్రాముఖ్యతను వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం అందించే పంటగా ఆయిల్ ఫామ్ నిలుస్తుందని, సరైన పద్ధతుల్లో సాగు చేస్తే రైతులు మంచి లాభాలు పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. రైతులు ఆధునిక సాగు విధానాలతో పాటు సేంద్రియ పద్ధతులను అనుసరించి వ్యవసాయంలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ , విద్యార్థులు సుష్మ, అఖిల, శ్రీధర్, రైతులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుపతిలో ఘనంగా AITUC రాష్ట్ర మహాసభలు -- కార్మికుల పక్షాన గళమెత్తిన కే. నాగిరెడ్డి




**తిరుపతి ఏప్రిల్ 28:( ప్రజావాణి)** తిరుపతి నగరంలో ఈ నెల 26, 27, 28 తేదీలలో నిర్వహించిన AITUC రాష్ట్ర మహాసభల్లో శ్రీశైలం ప్రాజెక్టు AITUC ప్రధాన కార్యదర్శి కే. నాగిరెడ్డి గారు పాల్గొని ప్రసంగించారు. ఈ మహాసభలకు ఏఐటీయూసీ నాయకులు కార్యదర్శి బాల నరసింహులు గారు హాజరయ్యారు. కే. నాగిరెడ్డి గారి ప్రసంగంలోని ముఖ్యాంశాలు:కార్మిక పోరాటం: కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి AITUC నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని కే. నాగిరెడ్డి గారు పిలుపునిచ్చారు. శ్రీశైలం ప్రాజెక్టు సమస్యలు: ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం, భద్రత మరియు పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులందరూ రాజకీయాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి తమ ఉనికిని చాటుకోవాలని ఆయన ఆకాంక్షించారు. దీనిలో భాగంగా ఏఐటియుసి పోరాట ఫలితంగా NMR కార్మికులకు సమాన వేతనము ఇప్పించడంలో న్యాయపోరాటం చేసి నేడు ప్రతి ఒక్క NMRకార్మికునికి 2 లక్షల నుంచి పది లక్షల వరకు ఇప్పించడం జరుగుతుందని AITUC సాధించిన ఘనతని చెప్పారుఈ మహాసభల్లో పాల్గొన్న బాల నరసింహులు గారు మాట్లాడుతూ కార్మిక నాయకులకు తన మద్దతును తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన వేలాది మంది కార్మిక ప్రతినిధుల సమక్షంలో జరిగిన ఈ సభలో శ్రీశైలం ప్రాజెక్టు కార్మికుల గళాన్ని నాగిరెడ్డి గారు బలంగా వినిపించారు. ప్రచురణార్థం,మీడియా సెల్, AITUC శ్రీశైలం ప్రాజెక్టు యూనిట్

# సమ్మర్ క్యాంపును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ ఏపీవో

- గిరిజన సంక్షేమశాఖ ఇన్స్టిట్యూషన్లలో వివిధ కోర్సులలో శిక్షణ





**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 28):** గిరిజన సంక్షేమ ఇన్స్టిట్యూషన్లలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులు వేసవి సెలవులలో ఇంటి పట్టునే ఉండకుండా సమ్మర్ క్యాంపులలో ఉత్సాహంతో పాల్గొని మీకు ఇష్టమైన కుట్లు అల్లికలు చిత్రలేఖనం, క్రాఫ్ట్ ఆర్ట్స్ శ్రద్ధగా నేర్చుకొని మీలో దాగివున్న ప్రతిభను పదిమందికి తెలిసేలా చేసుకోవాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్రాజు అన్నారు. మంగళవారం రోజు భద్రాచలం పట్టణంలోని గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు వారు ఎంచుకున్న చిత్రలేఖనం, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, డాన్సింగ్, కంప్యూటర్ శిక్షణతో పాటు వారిలో దాగివున్న ప్రతిభా పాటవాలను వెలికితీసి వారికి ఇష్టమైన అంశాలను తప్పనిసరిగా నేర్పించాలని అన్నారు. కంప్యూటర్ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు కంప్యూటర్లో వివిధ రకాల చిత్రాలతో పాటు, దానికి సంబంధించిన వర్డ్స్ కూడా నేర్పించాలని అన్నారు. అలాగే బాలికలకు డాన్సింగ్ ఇతర భరతనాట్యాలతో పాటు, కుట్లు, అల్లికలు కూడా అర్థమయ్యేటట్లు ఫ్యాకల్టీలు నేర్పించాలని అన్నారు. సమ్మర్ క్యాంపులో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు ఎండలో తిరగకుండా, మీరు ఏ కోర్సును ఎంచుకుంటారో దానిని శిక్షకులు అందిస్తున్న అంశాలను క్షుణ్ణంగా గమనించి, అర్థం కాకపోతే మరల అడిగి తెలుసుకుని సరదాగా నేర్చుకొని పరిణితి చెందాలని అన్నారు. సంబంధిత శిక్షకులు విద్యార్థినీ విద్యార్థులకు వివిధ కోర్సులలో శిక్షణ ఇచ్చేటప్పుడు పిల్లల యొక్క కదలికలు గమనించాలని అన్నారు. అనంతరం కంప్యూటర్, చిత్రలేఖనం, డ్యాన్స్ క్లాసులను పరిశీలించి, విద్యార్థిని విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూ వివిధ కోర్సులలో15 రోజులపాటు అందించే ఈ శిక్షణలను సద్వినియోగం చేసుకొని, తప్పనిసరిగా ప్రతి అంశం నేర్చుకోవాలని అన్నారు. అనంతరం సమ్మర్ క్యాంపుకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, సమ్మర్ క్యాంపులో విద్యార్థినీ విద్యార్థుల సంఖ్యను ఇంకా పెంచాలని హెచ్ఎంకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రమేష్, జిసిడిఓ అలివేలు మంగతాయారు, హెచ్ఎం సుభద్ర, శిక్షకులు సుజాత, నాగలక్ష్మి, మహాలక్ష్మి, ఆమని విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల ప్రచారంలో సమాచార శాఖను తీర్చిదిద్దాలి




**హైదరాబాద్/మన ప్రజావాణి (ఏప్రిల్ 28):** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలంటే సమాచార పౌర సంబంధాల శాఖ తన ప్రచార శైలిని మరింత ఆధునీ కరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగౌని పురుషోత్తం అన్నారు. ఐఅండ్ పీఆర్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిం చిన ముకుంద రెడ్డిని మంగళవారం రోజు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయం లో టీఎస్జేయూ ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈసందర్భంగా నారగౌని పురుషోత్తం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సమాచార శాఖది కీలక పాత్రఅని నొక్కి చెప్పారు. మారుతు న్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను జోడించి, ప్రచార విభాగాలను బలోపేతం చేయడం ద్వారా పథకాల లబ్ధిని ప్రజలకు మరింత చేరువ చేయవచ్చని ఆయన ఆకాంక్షించారు. అనుభవ జ్ఞులైన ముకుంద రెడ్డి నేతృత్వంలో శాఖ కొత్త పుంతలు తొక్కుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమం,వృత్తిపరమైన సమస్యల పరిష్కారంపై కూడా కమిషనర్ సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ముత్యం ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొని కమిషనర్‌ను ఘనంగా సన్మానించారు.

# బదిలీపై వెళ్తున్న అనుదీప్ దురిశెట్టి కి టీజీవో నేతల ఘన సన్మానం




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి**

ఖమ్మం జిల్లా కలెక్టర్ గా పనిచేసి బదిలీపై వెళ్తున్న అనుదీప్ దురిశెట్టి ఐఏఎస్ కు వీడ్కోలు సమావేశంలో టిజిఓ జిల్లా కార్యవర్గం తరఫున అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీజీవో కార్యదర్శి మోదుగు వేలాద్రి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, డాక్టర్ విజయకుమార్, మల్లెల రవీంద్ర ప్రసాద్, కనపర్తి వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు, టీజీవో కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐ గ్రౌండ్‌లో వాకర్ల కోసం స్ట్రీట్ లైట్లు ఏర్పాటు

● కౌన్సిలర్ మొలుమూరి కమల్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 28**పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటీఐ గ్రౌండ్‌లో వాకర్ల అభ్యర్థన మేరకు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఇటీవల వాకర్లు గ్రౌండ్‌లో లైటింగ్ సదుపాయం లేకపోవడంతో సాయంత్రం, రాత్రి సమయంలో తీవ్ర చీకటి నెలకొంటోందని, దాంతో పాములు సంచరిస్తూ ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని వారు స్థానిక ప్రజాప్రతినిధులను కోరారు.వాకర్ల సమస్యను దృష్టిలో ఉంచుకుని కౌన్సిలర్ మొలుమూరి కమల్ ఆదేశాల మేరకు వెంటనే చర్యలు తీసుకున్నారు. సమీపంలోనే ఎలక్ట్రిషియన్‌ను పిలిపించి, అవసరమైన చోట్ల స్ట్రీట్ లైట్లు అమర్చించారు. దీంతో వాకర్లకు రాత్రి సమయంలో సురక్షితంగా నడిచే సౌకర్యం కలిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి కౌన్సిలర్ మొలుమూరి కమల్ మరియు వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.వాకర్లు ఈ చర్యపై సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించినందుకు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా సాధికారతకు స్నేహ సంఘాల అవగాహన సదస్సు

● విద్యార్థినులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: ఎంపీడీవో శివరామకృష్ణ





**చెన్నారావుపేట ఏప్రిల్ 28 (ప్రజావాణి)** మండల కేంద్రంలోని ఎంఎస్ కార్యాలయంలో మంగళవారం మండల సమైక్య ఆధ్వర్యంలో స్నేహ సంఘాల అవగాహన సదస్సును అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు భారీగా హాజరై విద్యార్థినులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శివరామ కృష్ణ మాట్లాడుతూ... విద్యార్థినులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. స్నేహ సంఘాల ద్వారా లభించే స్ఫూర్తితో ఉన్నత చదువులు అభ్యసించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని, భవిష్యత్తు తరాలకు బలమైన పునాదులు వేయాలని పిలుపునిచ్చారు.ఐసీడీఎస్ సూపర్వైజర్ సుధ మాట్లాడుతూ.. విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా పోషణ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని, ఐసీడీఎస్ సూచనలను పాటించాలని కోరారు. అనంతరం ఏపీఎం తిలక్ మాట్లాడుతూ.. స్నేహ సంఘాల బలోపేతానికి అధికారులు, ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.ఈ సదస్సు లో రెవెన్యూ అబిద్ అలీ, ఎంఇఓ పాపమ్మ,ఆరోగ్య శాఖ డాక్టర్, పోలీస్ శాఖ అధికారులు, షీ టీమ్ అధికారులు మహిళా రక్షణ, చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ ?కార్యక్రమంలో మండల సమైక్య కోశాధికారి కవిత, సెర్ప్ అధికారులు మాణిక్యం, కట్టయ్య, బాబు, మంజుల, సుజాత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వివిధ గ్రామాల నుండి వచ్చిన విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జాప్యం వద్దు..

● మే 24 ఆఖరు గడువు: ఎంపీడీవో విజయ్ కుమార్



**చిగురుమామిడి, ఏప్రిల్ 28 (మన ప్రజావాణి ప్రతినిధి):** చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన మే 24వ తేదీలోపు తమ గృహ నిర్మాణాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఎంపీడీవో విజయ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం రేకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అల్లేపు సంపత్ అధ్యక్షతన నిర్వహించిన లబ్ధిదారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.మండల వ్యాప్తంగా మొత్తం 341 ఇందిరమ్మ ఇళ్లు మంజూరవగా, ఇప్పటివరకు కేవలం 38 ఇళ్లు మాత్రమే పూర్తిస్థాయిలో నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నాయని ఎంపీడీవో తెలిపారు. మెజారిటీ ఇళ్లు చివరి దశలో ఉన్నప్పటికీ, పనుల పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. రేకొండ గ్రామంలో మంజూరైన 36 ఇళ్లలో 27 ఇళ్లు స్లాబ్ దశకు చేరుకున్నాయని, మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.మే 24 గడువు సమీపిస్తున్న నేపథ్యంలో, లబ్ధిదారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా పనులను వేగవంతం చేయాలని సూచించారు. గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయని పక్షంలో తలెత్తే పరిణామాలను సీరియస్‌గా పరిగణించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో హౌసింగ్ ఏఈ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రోంటాల లావణ్య, కానవేణి శ్రీనివాస్, కుంట రేణుక, కాశవేణి నీలవ్వ, నెల్లి అరుణ, తీగల జయసుధ, మోర వెంకటలక్ష్మి, గోపగోనీ సునీత, కనకం మమత, గౌరిశెట్టి భాగ్యలక్ష్మి మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చౌడేపల్లిలో అబిష్ట మృత్యుంజయేశ్వర స్వామివారి తేరు ఊరేగింపు వైభవం



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 28** :అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం లోని అబిష్ట మృత్యుం జయేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వాహన సేవలు అత్యంత ఘనంగా నిర్వహించబ డ్డాయి. ఈ సందర్భంగా స్వామి వారిని అలంకరించిన తేరు పై గ్రామ పురవీధుల్లో ఊరేగించడం భక్తులను ఆకట్టుకుంది.పుష్పాలతో అందంగా ముస్తాబైన తేరు పై స్వామివారిని ప్రతిష్ఠించి ఊరేగింపును ప్రారంభించగా, గ్రామం అంతా పండుగ శోభను సంతరించుకుంది. మంగళవాయిద్యాలు, భజన మండళ్లు, హారతుల నడుమ ఊరేగింపు కొనసాగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వేదమంత్రాల మధ్య పూజలు నిర్వహించగా, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. భక్తులు తమ మొక్కులు తీర్చుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ వాహనోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపగా, కార్యక్రమం శాంతియుతంగా విజయవంతంగా ముగిసింది.

# వి.కోటలో విలేఖరి హత్యపై ఆగ్రహం

● దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్





**మన ప్రజావాణి చౌడేపల్లి ఏప్రిల్ 28**పలమనేరు నియోజకవర్గం, వి.కోట ఆంధ్రజ్యోతి విలేఖరి, ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకుడు జగన్మోహన్ రెడ్డి హత్యపై స్థానికంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.జగన్మోహన్ రెడ్డి నిజాలను నిర్భయంగా వెలికి తీసే ధైర్యవంతుడైన పాత్రికేయుడని నాయకులు పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను బయటపెట్టడమే ఆయన లక్ష్యమైందని తెలిపారు. అయితే కొందరు రౌడీషీటర్లు కక్ష పెంచుకుని, మంగళవారం తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లిన సమయంలో అతి కిరాతకంగా కత్తులతో దాడి చేసి హత్య చేయడం అమానుషమని తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్యంలో నాలుగవ స్థంభంగా భావించే జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత ఆందోళనకరమని వారు పేర్కొన్నారు. జర్నలిస్టులకు తగిన రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఘటనపై పోలీసులు సమగ్ర దర్యాప్తు జరిపి, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ప్రత్యేక విచారణ చేపట్టాలని సూచించారు.ఈ నిరసన కార్యక్రమంలో నాగరాజా, రామారావు, గోవిందయ్య, కూరపర్తి శ్రీనివాసులు, మురళి, లీలా కుమార్, దేవేంద్ర, అశోక్, ఇస్సా రాము, ఉత్తరాది హరిప్రసాద్, వెంకటేష్, జై కుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 28 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు.మంగళవారం నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. రిజిస్టర్లు తనిఖీ చేయడంతో పాటు ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. గర్భిణులతో ప్రత్యేకంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, చెకప్‌లు క్రమం తప్పకుండా జరుగుతున్నాయా అనే విషయాలను తెలుసుకున్నారు.ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా, అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అనే అంశాలపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు మరియు ఇతర అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ తెలిపారు.ప్రతి రోజు ఇన్‌పేషెంట్స్, ఔట్‌పేషెంట్స్ సంఖ్య, గర్భిణీల చెకప్‌లు, అందుబాటులో ఉన్న పరీక్షలు, ప్రతి నెల జరిగే ప్రసవాల సంఖ్య తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలన్నారు. ముఖ్యంగా సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్యులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఎంపీడీవో, మెడికల్ ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి హత్యపై ఆగ్రహం

● నిందితులను వెంటనే అరెస్టు చేయాలి
● బాధిత కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి: ఏపీడబ్ల్యూజేఎఫ్





**మన ప్రజావాణి పుంగనూరు, ఏప్రిల్ 28** చిత్తూరు జిల్లా వి.కోట మండలం ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యపై ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. హత్యకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాయలసీమ జిల్లాల ఇన్చార్జ్ కవరకుంట్ల జయరాజ్ డిమాండ్ చేశారు.ఈ ఘటనకు నిరసనగా పుంగనూరు పట్టణంలో ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీబీజేఏ ఆధ్వర్యంలో భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ర్యాలీ ఎంపిటి రోడ్డు మీదుగా పోలీస్ స్టేషన్ వరకు సాగింది.నిజం రాసినందుకే హత్య ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి తన వృత్తి ధర్మాన్ని నిబద్ధతతో నిర్వర్తిస్తూ ఎర్రచందనం స్మగ్లింగ్, భూకబ్జా అక్రమాలను వెలికితీసినందుకే టార్గెట్ చేసి హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రశ్నించే గొంతును అణచివేయాలని చూస్తే అది మరింత బలంగా ఎదురు తిరుగుతుంది. ఈ హత్య ప్రజాస్వామ్యంపై దాడి" అని అన్నారు.

ప్రత్యేక చట్టం అవసరం

జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 'జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్' అమలు చేయాలని డిమాండ్ చేశారు. మీడియా స్వేచ్ఛను కాపాడేందుకు, జర్నలిస్టుల భద్రతను పర్యవేక్షించేందుకు 'మీడియా కమిషన్' ఏర్పాటు చేయాలని కోరారు.

ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ ఈ హత్య వెనుక ఉన్న సూత్రధారులను గుర్తించి కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు తరలించి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.

భారీగా పాల్గొన్న జర్నలిస్టులు ఈ నిరసనలో ఏఐఎస్ఎఫ్, సీపీఐ, మాల మహానాడు తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం పుంగనూరు సీఐ సుబ్బరాయుడుకు వినతిపత్రం సమర్పించారు.

కార్యక్రమంలో షేక్ సలీం భాషా, పి.ఎ. హిదాయతుల్లా, ఎల్. నాగరాజా, గిరిశేఖర్, ఎండి సైఫుల్లా, డాక్టర్ తల్లా శ్రీనివాస్, జి.ఆర్. మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ డెయిరీ విజయవంతం చేసేందుకు సమగ్ర ప్రణాళిక అమలు చేయాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్
● ఇందిరా మహిళా డెయిరీపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఇందిరా మహిళా డెయిరీని విజయవంతం చేసేందుకు విజయ డెయిరీ నమూనాను అనుసరిస్తూ సమగ్ర ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మంగళవారం కలెక్టరేట్‌లో ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ అమలులో వ్యవస్థీకృత విధానాన్ని అనుసరించాలని సూచించారు. విజయ డెయిరీ ప్రతినిధులను కూడా ఆ బోర్డులో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. దీనివల్ల మహిళా సంఘాలకు ప్రయోజనం చేకూరడమే కాకుండా, కార్యక్రమం సమర్థవంతంగా నడుస్తుందని అన్నారు.ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో రోజుకు సుమారు 6 వేల లీటర్ల పాలను విజయ డెయిరీ సేకరిస్తుండగా, ఇందిరా మహిళా డెయిరీ ద్వారా దశల వారీగా 40 వేల లబ్ధిదారులకు పశువులు పంపిణీ చేసి, రోజుకు 80 వేల లీటర్ల పాలు సేకరించే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు.విజయ డెయిరీ నమూనాను ప్రతిరూపంగా తీసుకుని, అవసరమైన విధంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని,రిటైర్డ్ ఉద్యోగుల మార్గదర్శకత్వాన్ని వినియోగించు కోవాలని సూచించారు. శాఖల వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, ప్రతి నిర్ణయాన్ని లిఖిత పూర్వకంగా అమలు చేయాలని ఆదేశించారు.ఎంఎన్‌ఆర్‌ఈజీఎ నిధుల ను లబ్ధిదారుల పశువుల షెడ్ల నిర్మాణానికి వినియోగించే విధంగా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. పశువుల కొనుగోలు లబ్ధిదారుల ఆమోదంతోనే జరగాలని, కొనుగోలు మార్గదర్శకాలపై ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. బీఎంయూ స్థాయిలో విజయ డెయిరీ సిబ్బంది నమూనాను అనుసరించి, అదే విధానాన్ని ఇందిరా మహిళా డెయిరీలో అమలు చేయాలని, మహిళలు వివిధ బాధ్యతలు చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. లబ్ధిదారులకు సబ్సిడీ మొత్తాన్ని సకాలంలో జమ చేయడానికి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని, లబ్ధిదారుల కోసం నాన్-ఆపరేటివ్ బ్యాంక్ ఖాతాలను ప్రారంభించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు .రాష్ట్రానికి రోజు ఇతర రాష్ట్రాల నుంచి అనేక లీటర్ల పాలు దిగుబడి అవుతున్నాయని, వీటిని తగ్గించేందుకు చర్యలు తీసు కోవాలని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ పశువుల పంపిణీ ద్వారా ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే పాలను సమర్థవంతంగా సేకరించేలా అవసరమైన ఒప్పందాలు కుదుర్చుకుని, దశలవారీగా పాల ఉత్పత్తిని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశం లో డి.ఆర్.డి.ఓ., ట్రైబల్ వెల్ఫేర్, బిసి, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఏపిఎం., సంబంధిత మండల ఎంపీడీఓలు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్-డీజిల్ కొరతను పరిష్కరించాలి..

- ఆయిల్ మాఫియా పై చర్యలు తీసుకోవాలి
- ఆంధ్ర ప్రదేశ్ రైతూ కూలీ సంఘము నేత కర్నాకుల డిమాండ్.

**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న పెట్రోల్-డీజిల్ కొరతను వెంటనే పరిష్కరించాలని, ఆయిల్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నాడు కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం పెట్రోల్ బంకు వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకులు వీరాంజనేయులు మాట్లాడుతూ... ప్రధానంగా కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితోనే ఈ ఆయిల్ కొరత అనేది ఏర్పడుతుందని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పెట్రోల్-డీజిల్ సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, కేరళ, అస్సాం గుజరాత్, ఢిల్లీ అనేక రాష్ట్రాల్లో లేని పెట్రోల్- డీజిల్ కొరత ఒక్క ఆంధ్రప్రదేశ్ లో ఉందంటే పరిపాలకులు ఏ విధంగా పరిపాలిస్తున్నారో అర్థం చేసుకోవాలని ఆయన తెలిపారు. మరొకవైపు ఆయిల్ మాఫియా, బంకు యాజమాన్యాలు పెట్రోల్




కొట్టకుండా వేలకు వేలు లీటర్లు దాచుకుని లీటరుపై 150 రూపాయలు వసూలు చేస్తూ అమాయక ప్రజల వద్ద దోపిడీ చేస్తున్నారని, ఈ విషయంపై కనీసం రాజకీయ నాయకులు కానీ, ప్రభుత్వ అధికారులు కానీ పట్టించుకున్న పాపాన్న పోలేదని ఆయన విమర్శించారు. తక్షణమే ఆయిల్ మాఫియాని అరికట్టి పెట్రోల్-డీజిల్ కొరతను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి కే. సతీష్, రంగవల్లి నగర్ నాయకులు డాన్ శ్రీను, సత్తిబాబు, మంగయమ్మ,






నూకరాజు, మరియమ్మ, ఆంధ్ర, దుర్గ, లక్ష్మి,రమాదేవి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థాన నిర్లక్ష్యంపై రోడ్డెక్కిన హనుమాన్ భక్తులుఅపర భద్రాదిలో ఆగ్రహ జ్వాలలు

- త్రాగునీటి వంటి ప్రాథమిక అవసరాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు





**జమ్మికుంట ఏప్రిల్ 28 (ప్రజావాణి)** హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట మండలం లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి ఇల్లంతకుంట అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో అధికారుల నిర్లక్ష్యంపై హనుమాన్ భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డెక్కారు. ఇల్లందకుంట చౌరస్తాలో భక్తులు నిరసన చేపట్టి, ఆలయ నిర్వహణలో అవినీతి జరుగుతోందనిఆరోపించారుభక్తులకు కనీస సౌకర్యాలు కూడా అందించడం లేదని, త్రాగునీటి వంటి ప్రాథమిక అవసరాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో అనవసరంగా అధిక బిల్లులు చూపిస్తూ భక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారుఆలయంలో జరుగుతున్న అక్రమాలపై వెంటనే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని భక్తులతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దారు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో భక్తులు నిరసనను విరమించారు.

# నిజాలు వెలికి తీస్తే హత్యలా ??

- ఉలిక్కి పడ్డ ఆంధ్రప్రదేశ్
- జర్నలిస్టులకు రక్షణ కరువు

**మన ప్రజావాణి చిత్తూరు బ్యూరో ఏప్రిల్ 28**చిత్తూరు జిల్లా,వి.కోట మండలంలో విలేకరి హత్య ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి వి.కోట మండలంలో ఆంధ్రజ్యోతి పత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి పై ఈరోజు ఉదయం గుర్తుతెలియని దుండగులు దాడి చేసి హత్య చేసిన దుర్ఘటన చోటుచేసుకుంది.సంఘటన విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ తుషార్ డూడి సంఘటనా స్థలానికి స్వయంగా చేరుకుని, హత్య జరిగిన పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి ఘటనపై పూర్తి వివరాలు సేకరించారు.అలాగే సంఘటనా ప్రదేశం పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించి, దర్యాప్తుకు అవసరమైన ఆధారాలను సేకరించారు.ఈ సందర్భంగా నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేయాలని జిల్లా పోలీసు అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేస్తూ,దర్యాప్తు



వేగవంతం చేయాలని సూచించారు. కేసును అన్ని కోణాల్లో పరిశీలిస్తూ ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు.తదుపరి, వి.కోట ప్రాంతంలోని మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఈ హత్యకు గల కారణాలను లోతుగా విచారిస్తున్నామని, నిందితులను యుద్ధ ప్రాతిపదికన గుర్తించి త్వరలోనే అరెస్ట్ చేస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా, దర్యాప్తు పూర్తయ్యే వరకు మీడియా మిత్రులు సంయమనం పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరూ మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడకూడదని, సమాజంలో అశాంతి కలిగించే ప్రచారాలకు దూరంగా ఉండాలని కఠినంగా హెచ్చరించారు.ఇటువంటి భావోద్వేగపూరిత లేదా అపోహలను వ్యాప్తి చేసే విషయాలను సోషల్ మీడియా వేదికలలో పోస్టు చేయకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ఎస్పీ స్పష్టం చేశారు.ఇదిలా ఉండగా రాష్ట్రం మొత్తం ఈ సంఘటన నేపథ్యంలో చాలా చోట్ల దర్నాలు, రాస్తారోకో లు నిర్వహించారు.హంతకులను బహిరంగంగా ఉరితీయాలని నినాదాలు చేశారు.

# రాయపోల్ మాజీ ఎంపీటీసీ దత్త రెడ్డి మృతి బాధాకరం

- రాష్ట్ర భాష సంస్కృతిక సలాదారులు దరువు అంజన్న.



**రాయపోల్ ఎప్రిల్ 28.( ప్రజావాణి):**సిద్దిపేట జిల్లా రాయపోల్ మాజీ ఎంపీటీసీ దత్త రెడ్డి గుండె పోటుతో మృతి చెందడం ఎంతో బాధాకరమని తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతిక సలహాదారులు దరువు అంజన్న తీవ్ర విచారణ వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన రాయపోల్ మండల కేంద్రంలోని దత్తా రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 1995 సంవత్సరంలో రాయపోల్ ప్రథమ తొలి ఎంపీటీసీగా గెలుపొంది ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తాను చిన్నప్పుడు రాయపోల్ గ్రామంలో చదువుకున్నప్పుడు దత్తా రెడ్డి మంచి ప్రోత్సహం కల్పించేవాడని. గ్రామ అభివృద్ధిలో అందరిని కలుపుకుపోయి అభివృద్ధి. సంక్షేమ పథకాలు నిరుపేదలకు అంది విధంగా కృషి చేసిన దత్తారెడ్డి మృతి బాధాకరమన్నారు. ఆయన మృ పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాల్లో నిస్వార్థంగా ప్రజాసేవ చేసిన ఆనాటి ప్రజా ప్రతినిధులు మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు. ప్రజాప్రతినిధులు. దత్త రెడ్డి కుటుంబ సభ్యులు. నాయకులు తదితరులు ఉన్నారు..

# మెగా జాబ్ మేళాతో నిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్
- 3200 ఖాళీల భర్తీ లక్ష్యంగా మెగా జాబ్ మేళా కు అధికారుల కసరత్తు

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మెగా జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశమై మే 4న నిర్వహించనున్న జాబ్ మేళా నిర్వహణపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి నిరుద్యోగ యువతకు నైపుణ్యాలు పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, అందులో మెగా జాబ్ మేళా ఒక ముఖ్య కార్యక్రమమని పేర్కొన్నారు.జాబ్ మేళా ద్వారా మొత్తం 3200 ఖాళీలను భర్తీ చేయనున్నామని, సుమారు మూడు రెట్లు అంటే 10 వేల మంది యువత హాజరయ్యే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను తక్షణమే ప్రారంభించి, వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సరైన వేదికను ఎంపిక చేయాలని ఆదేశించారు.యువతను పెద్ద ఎత్తున సమీకరించేలా ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ చానెల్స్, పత్రికలు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. మెగా జాబ్ మేళాలో 80కి పైగా కంపెనీలు పాల్గొననున్నందున, వేదిక ఎంపికకు ముందు పోలీసు శాఖతో సమన్వయం



చేయాలని, ప్రతి జిల్లాఅధికారి తనకు కేటాయించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వేదిక విశాలంగా ఉండి, వేచి ఉండే ప్రదేశం, కూర్చునే సదుపాయాలు, కంపెనీల స్టాల్స్ ఏర్పాటు చేసుకునే స్థలం ఉండాలని, ప్రజలకు సులభంగా చేరుకునే విధంగా ఉండాలని తెలిపారు. తాగునీరు, ఈవెంట్ కోఆర్డినేటర్లు, దిశా నిర్దేశక బోర్డులు, సైన్ బోర్డులు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మెగా జాబ్ మేళా వేదికలో హై స్పీడ్ ఇంటర్నెట్, సాంకేతిక సిబ్బంది, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు వంటి ఐటీ మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉండాలని, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, సరిపడా పార్కింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం, పట్టణంలో వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని, క్యూఆర్ కోడ్ ద్వారా కంపెనీల వివరాలు,



ఖాళీల సంఖ్య, అర్హతలు వంటి పూర్తి సమాచారం అందుబాటులో ఉంచాలని తెలిపారు.టాస్క్ ద్వారా 80కి పైగా కంపెనీలు ఉదయం సమయానికే వేదికకు చేరుకునేలా చూడాలని, వారికి నగరంలో వసతి వంటి సదుపాయాలు సమకూర్చాలని సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ మెగా జాబ్ మేళా నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని సూచించారు. అభ్యర్థుల నమోదు, ఇంటర్వ్యూ ల నిర్వహణ, కంపెనీల సమన్వయం, యువత సమీకరణ వంటి అంశాల్లో ముందస్తు ప్రణాళిక తో వ్యవహరించాలని తెలిపారు. ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో డివైఎస్ఓ సునీల్,ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ డబ్ల్యూ.జె. ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి, అసిస్టెంట్ డైరెక్టర్ ఇండస్ట్రీస్ ఈ. నకుల్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణుమాధవ్, ఈడీఎం దుర్గ ప్రసాద్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మకర్తల మండలి సమావేశం





**నంద్యాల జీల్లా శ్రీశైలం ఏప్రిల్ 28 (ప్రజావాణి ):**ఈ రోజు (28.04.2026) దేవస్థానం ధర్మకర్తల మండలి 6వ సమావేశం నిర్వహించబడింది. కార్యాలయ భవనములోని మీటింగ్ హాల్ నందు ఈ ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించబడింది.కాగా సమావేశంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు, సభ్యులు శ్రీ బోడేపూడి వెంకటసుబ్బారావు, శ్రీమతి జవ్వాజి రేఖాగౌడ్, వీడియోకాన్ఫరెన్సు ద్వారా పాల్గొన్నారు. కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, తక్కిన పలువురు సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు ప్రత్యక్షంగా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో మొత్తం 22 అజెండా అంశాలు చర్చించబడ్డాయి. వీటిలో 15 అంశాలు ఆమోదించబడ్డాయి. తక్కిన వాటిలో 5 అంశాలు వాయిదా వేయడం జరిగింది. మిగిలిన 2 అంశాలు తిరస్కరించబడ్డాయి.సమావేశం ప్రారంభంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు మాట్లాడుతూ మౌలికసదుపాయాల కల్పనపై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అదేవిధంగా క్షేత్రాభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోబడుతాయన్నారు. ముఖ్యంగా భక్తులరద్దీకనుగుణంగా ఆయా ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. భక్తుల నుంచి పూర్తిస్థాయి సంతృప్తి వచ్చేవిధంగా ఆయా ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు.కాగా సమావేశంలో క్షేత్రపరిధిలో భక్తులరద్దీకనుగుణంగా గుర్తించిన మొత్తం 20 ప్రదేశాలలో బి.ఓ.టి పద్ధతిన అన్ని సౌకర్యాలతో శాశ్వత శౌచాలయాల ప్రాంగణాలను ( పర్మనెంట్ పబ్లిక్ టాయిలెట్స్) నిర్మించాలని తీర్మానించడం జరిగింది. రాబోవు 6 మాసాలలోగా ఈ పని పూర్తి చేయాలని నిర్ణయించడమైనది.టోల్‌గేట్ సమీపం నుంచి కుమారసదనం వరకు రూ. 24లక్షల వ్యయంతో సి.సి రోడ్డు నిర్మించాలని తీర్మానించడమైనది.వర్కుషాపు నుంచి పాతాళగంగ పాతమెట్ల వరకు రూ. 36,50,000 లక్షల అంచనా వ్యయంతో అండరు గ్రౌండ్ డ్రైనేజీ బైపాస్ పనులు చేపట్టుటకు తీర్మానించడమైనది.దేవస్థానం గో సంరక్షణశాలలో గోవులకు అవరమైన వరిగడ్డి మరియు పచ్చిగడ్డి సరఫరాకు సంబంధించిన టెండరును ఆమోదించడమైనది. సిద్ధరామప్ప షాపింగ్ కాంప్లెక్సు నందు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నూతన శాఖను ఏర్పాటు చేసుకొనుటకు ఆమోదాన్ని తెలపడం జరిగింది.ఇంకా సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. రోజురోజుకు పెరుగుతున్న భక్తులరద్దీకనుగుణంగా క్యూకాంప్లెక్సునిర్మాణాన్ని త్వరలో చేపట్టాలని నిర్ణయించబడింది.అదేవిధంగా సామాన్య భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు క్షేత్రపరిధిలో పలుచోట్ల ఉన్న ప్రస్తుత డార్మిటరీలను ఆధునీకరించడంతో పాటు నూతనంగా మరిన్ని డార్మిటరీలను నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించబడింది పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాబోవు వర్షాకాలంలో క్షేత్రపరిధిలో పలుచోట్ల కనీసం ఆరువేల మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగింది.

# కాకరవాయిలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం.

- 25 ఏళ్ల బీఆర్ఎస్ ప్రయాణానికి ఘన వేడుక.
- బాణాసంచా, కేక్ కట్‌తో కార్యకర్తల సందడి.
- భారీగా తరలి వచ్చిన అభిమానులు, నాయకులు.
- నాయకుల ఆధ్వర్యంలో విజయవంతమైన వేడుకలు.

**తిరుమలాయపాలెం, ప్రజావాణి, ఏప్రిల్ 28:**కాకరవాయి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని కార్యకర్తలు బీఆర్ఎస్ అధ్యక్షుడు వీరబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా



నిర్వహించారు.పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కార్యకర్తలు బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టడం ద్వారా ఒకరినొకరు అభినందించుకున్నారు.పార్టీ పట్ల తమ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుదుర్ల మధు, వీరబోయిన దేవేందర్, షేక్ ఆసిఫ్, అన్నం లింగారెడ్డి, తాటి త్రిమూర్తులు, గంగయ్య, గుంటి ప్రసాదు, సురేష్,గణేష్,చంద్రయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డీపీఆర్ఓకు గవర్నర్ ప్రెస్ సెక్రటరీ అభినందనలు




**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఏడుకొండలు ఇటీవల బాధ్యతలు స్వీకరించగా.. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా డీపీఆర్ఓ ఏడుకొండలుకు గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నందీశ్వరస్వామికి విశేషపూజ



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 28(ప్రజావాణి)**లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (28.04.2026) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనల ను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# పెట్రోల్ బంకుల నిర్వహాకులతో అదనపు కలెక్టర్ సమావేశం...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28**మంగళవారం రోజు పెట్రోలియం సేల్స్ అధికారులతో ( ఐఓసి/బిపిసి/హెచ్పిసి/నాయర) పెట్రోల్ బంకుల నిర్వహాకు లతో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో సేల్స్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. డిడి కట్టిన బంకు యజమానులకు వెంటనే ఆయిల్ సరఫరా చేయాలని , పెట్రోల్ , డీజిల్ కొరత లేకుండా చూసు కోవాలని తెలిపారు. అలాగే వరి ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నందున , రైతులకు ధాన్యం రవాణా వాహనాలకు , హార్వెస్టర్లకు , అత్యవసర సేవ వాహనాలు , నిత్యవసర సరుకు రవాణా వాహనాలను ఇబ్బంది కలగ కుండా సరిపడా పెట్రోల్ / డీజిల్ నిల్వలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఆయిల్ సంస్థల వద్ద అవసరానికి సరిపడ పెట్రోలు , డీజిల్ నిల్వలున్నాయని , ఆయిల్ సరఫరాలోనూ ఇబ్బందుల్లేవని , వదంతులు నమ్మి అవసరానికి మించి పెట్రోలు కొనవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి , జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యం.

- మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య



**రాయపోల్.ఏప్రిల్ 28.(ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల్ మంతూర్ గ్రామంలో నూతన వడ్ల నూర్పిడి (జల్లి) యంత్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. మంతూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన జల్లి యంత్రంను ప్రారంభించడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. వడ్లు నూర్పిడి చేయడానికి సులభతరం చేయడానికి ఈ జల్లి యంత్రం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహమ్మద్ పర్విజ్, ఏపీఎం యాదగిరి, సీసీ నాగరాజు, ఉప సర్పంచ్ సంతోష్, ఏఎంసీ డైరెక్టర్ పట్నం యాదగిరి, సీఏ నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# మే డే ఏర్పాట్లకు సంబంధిత అధికారులతో సమావేశం...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28**మే డే వేడుకలు--2026 ఏర్పాట్లకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సభ్యులందరితో ఈరోజు రెవెన్యూ అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించబడం జరిగింది.

ఈ సమావేశంలోజిల్లా స్థాయి కార్యక్రమ నిర్వహణ , శాఖల మధ్య సమన్వయం , అవగాహన కార్యక్రమాలు , అవార్డు గ్రహీతలను ఖరారు చేయడంపై సవివరంగా చర్చలు జరిగాయి. కార్య క్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేసి , దానిని సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత శాఖలన్నింటికీ సూచించ డమైనది. ఈ కార్యక్రమంలో పి. అరుణ , ఏసీఎల్ నల్గొండ కన్వీనర్ పి. సాహితి , డీఈఓ సభ్యులు యూవీవీఎస్ భీమారావు , డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ సమావేశానికి హాజరయ్యారు.

# ఎస్సైను సత్కరించిన తవణంపల్లి ప్రెస్ క్లబ్ కమిటీ.



**తవణంపల్లి ఏప్రిల్ 28 ప్రజావాణి,:** తవణంపల్లి మండలంలోని పోలీస్ స్టేషన్ లో కొత్త ఎస్సైగా రమేష్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా తవణంపల్లి ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించిన ఎస్సైను ఘనంగా సత్కరించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తవణంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జగన్నాథం, ప్రధాన కార్యదర్శి అనంత కుమార్, ఉప కార్యదర్శి రామకుమార్, సభ్యులు గజేంద్ర, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బంధువు భూమికి విలువ కోసమే బైపాస్ రోడ్..

- జీఓ వచ్చి రెండేళ్లయినా భూసేకరణకు డబ్బులు రాలే.
- రోడ్డున పడనున్న 137 బలహీనవర్గాల కుటుంబాలు.
- బైపాస్ రోడ్డు..బ్రిడ్జితో మంథని ప్రజలకు ఉపయోగం లేదు.
- రోడ్డు నిర్మాణంపై మంథని ఎమ్మెల్యే పునరాలోచన చేయాలి.
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.







**మంథని,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 28**మంథని ఎమ్మెల్యేకు దగ్గరి బంధువు భూములకు విలువ రావాలని,రియల్ ఎస్టేట్ చేసుకునేందుకే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బైపాస్ రోడ్డుకు శ్రీకారం చుట్టారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పేర్కొన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని అంగులూరు శివారులో శ్రీపాద బైపాస్ రోడ్డు నిర్మాణ జరిగే ప్రాంతం, పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ రోడ్డు నిర్మాణంతో మంథని ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని, ఇది వృదా అని పలుమార్లు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. బైపాస్ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి రెండేళ్ల క్రితమే జీఓ వచ్చిందని, ఇప్పటి వరకు భూసేకరణకు డబ్బులు రాలేదని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంలో 80ఎకరాలు, 137 మంది రైతు కుటుంబాలు రోడ్డున పడనున్నాయని తెలిపారు. ఎమ్మెల్యేకు ఓట్లు వేసింది కాపులు ఇతర సామాజిక వర్గాలేనని,ఇక్కడ కాపులకు భూములు ఉండవద్దనే ఆలోచనతోనే రోడ్డుకు ప్రతిపాదన చేసినట్లు కన్పిస్తోందన్నారు. అయితే ఇక్కడ సింహభాగం రైతులంతా బలహీన వర్గాలకు చెందిన వారేనని ఆయన వివరించారు. ఇప్పటి వరకు భూసేకరణకు డబ్బులు రాకున్నా,రోడ్డు ఈ ప్రాంత ప్రజలకు అవసరం లేకున్నా కేవలం ఎమ్మెల్యే బంధువు కోసమే రోడ్డు వేస్తున్నట్లు అర్థం అవుతోందని,ఇప్పటికైనా ఎమ్మెల్యే పునరాలోచన చేసి ఈ రోడ్డునిర్మాణాన్ని ఆపివేయాలని కోరారు. మంథని ఎమ్మెల్యేకు ఈ మట్టితో సంబంధంలేదని, ఇక్కడ పుట్టలేదని, పెరుగలేదని,ఇంకా ఇక్కడ వ్యవసాయంకూడా లేకపోవడంతో రైతుల బాధలు తెలియవన్నారు. తాను ఇక్కటి మట్టిలో పుట్టి పెరిగామని,ప్రజలతో కలిసి బతుకుతున్నం కనుకనే ఆలోచన చేయమంటున్నామని అన్నారు. మీ బంధువుకు ఏదైనా సాయం చేయాలంటే మీకు ఉన్న ఇండస్ట్రీ,ఐటీలో సాయం చేయండే కానీ రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. మంథని, అంగూళురు,విలోచవరం గ్రామ శివారు రైతులే ఎక్కువగా ఉన్నారని ఆయన వివరించారు. ఎమ్మెల్యే బంధువుతో పాటు కాంగ్రెస్ పార్టీ వాళ్ల కోసం ఇది ఆలస్యం చేస్తున్నారని,ఇందులో ల్యాండ్ మాఫియా కూడా ఉందని ఆయన ఆరోపించారు. కాంగ్రెసోళ్ల భూములకు నాలా కన్వర్షన్ చేస్తున్న అధికారులు స్థానిక రైతులకు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు ఉంటే రెండు పంటలు పండుతున్న ఈ భూముల్లో మూడు పంటలు తీసుకోవచ్చన్నారు. పచ్చని పొలాలు హైవేకు దగ్గర ఉన్న ఈ భూములకు మంచి డిమాండ్ ఉండగా కేవలం అవసరం లేని రోడ్డు కోసం గుంజుకునే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. ఈ ప్రాంతం బాగుపడుతుం దంటే మా ఆస్తులు,భూములు తీసుకోవచ్చని,కేవలం తండ్రి పేరుకోసమో,బంధువు భూములకు విలువ కోసమో భూములు తీసుకుంటే ఊరుకునేది లేదన్నారు. ప్రతిపక్షాలు ఏదైనా మాట్లాడితే అందులో వాస్తవాలు,అవాస్తవాలను బేరీజు వేసుకుని వాస్తవాలు ఉంటే గమనించాలని ఆయన హితవు పలికారు. ఈ బైపాస్ రోడ్డు నిర్మాణం చేస్తే ఈ ప్రాంతానికి నష్టమే జరుగుతుందని,కరకట్టలతో నీళ్లు ఆగి పంటలు మునిగిపోయే ప్రమాదం ఉందన్నారు. ఆనాడు ఆరెంద మల్లారం వద్ద కరకట్టల విషయంలో అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని, దీంతో నాలుగేండ్లుగా పంటలు నీళ్లలోనే మునిగిపోతున్నాయని, అలాంటి పరిస్థితులు మళ్లీ ఎదురవుతాయని ఆయన గుర్తు చేశారు. రెండేళ్లయినా భూసేకరణకు డబ్బులు రాలేదన్న విషయాన్ని గుర్తించి ఉపయోగం లేని రోడ్డు నిర్మాణాన్ని తక్షణమే ఆపేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే బోయిన్పేట, గొల్లగూడెం మీదుగా రింగ్రోడ్డు నిర్మిస్తే ఈ ప్రాంతం కొంత మేర అభివృద్ధి చెందే అవకాశం ఉందని,ప్రజలకు ఉపయోగపడే రీతిలో పనులు చేయాలని,తక్షణమే బైపాస్ రోడ్డు నిర్మాణంపై పునరాలోచన చేయాలని ఆయన స్పష్టం చేశారు.

# సింగరేణి సంరక్షణకై మొండి బకాయిలు వెంటనే చెల్లించాలి

- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయు డిమాండ్.






**రామగుండం, మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 28**సింగరేణి కాలరీస్ సంస్థను ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించాలని,జెన్కో , ట్రాన్స్కో సంస్థలు చెల్లించాల్సిన వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, మంగళవారం హైదరాబాద్ విద్యుత్ సౌదా వద్ద సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు టిజి జెన్ కో ఛైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ... ప్రధాన అంశాలను వెల్లడించారు,ఆర్థిక సంక్షోభంతో సింగరేణి సంస్థలో సుమారు 40,000 మంది శాశ్వత ఉద్యోగులు, 27,000 మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్న సింగరేణి సంస్థ నేడు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. కార్మికుల జీతభత్యాలు,సంక్షేమ పథకాలు,కనీస పనిముట్లు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో బొగ్గు ఉత్పత్తికి కీలకమైన హెవీ ఎక్విప్మెంట్ మిషనరీ,డీజిల్ బోజర్లు,భూగర్భగనులలో ఎల్ హెచ్ డి మిషనరీలు కొనుగోలుకు కూడా నిధుల కొరత ఏర్పడటం శోచనీయం, డబ్బులు లేక సింగరేణి కార్మికుల సంక్షేమాన్ని,రక్షణని గాలికి వదిలేయాల్సిన పరిస్థితి నెలకొంది. భారీగా పేరుకుపోయిన బకాయిలు 2014 నుండి ఇప్పటి వరకు విద్యుత్ సంస్థల నుండి సింగరేణికి రావాల్సిన బకాయిలు అక్షరాలా రూ.46,000 కోట్లకు చేరుకున్నాయి. ఇప్పటివరకు జన్కో నుండి రూ.19000 కోట్లు బకాయి ఉండగా, ట్రాన్స్కో నుండి 27000 కోట్లు బకాయి ఉన్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండేళ్లలోనే 2023,25 రూ.10,000 కోట్లు పెరగడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రభుత్వ బాధ్యత ప్రభుత్వ గ్యారెంటీతో బొగ్గు సరఫరా చేసిన సింగరేణికి,ఇతర ప్రభుత్వ సంస్థలైన జెన్కో, ట్రాన్స్కోల నుండి బకాయిలు ఇప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది,ఒక ప్రభుత్వ సంస్థను కాపాడటానికి మరో సంస్థ బకాయిలు చెల్లించకపోవడం వల్ల సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఈ డిమాండ్లను నెరవేర్చాలని టీజీ జెన్కో ,ట్రాన్స్కో నుండి రావాల్సిన రూ. 46,000 కోట్ల బకాయిలను వెంటనే వడ్డీ తో సహా చెల్లించాలి. సింగరేణి కార్మికుల సంక్షేమానికి,సంస్థ అభివృద్ధికి ఆటంకం కలగకుండా నిధులు విడుదల చేయాలి. బ్యాంకుల వద్ద అప్పులు తెచ్చే పరిస్థితి నుండి సంస్థను విముక్తి చేయాలి. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు కామ్రేడ్ భూపాల్,రాష్ట్ర అధ్యక్షుడు మందా నర్సింహారావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి, ఆర్టిటూ ఏరియా సెక్రెటరీ కుంట ప్రవీణ్ కుమార్, అధ్యక్షుడు బానోత్ వినయ్ మరియు ఇతర ఏరియా సింగరేణి వ్యాప్తంగా ఉన్న అధ్యక్ష కార్యదర్శులతో పాటు నాయకులు కార్యకర్తలు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం సర్పంచ్ దారావత్ రమేష్






**చెన్నారావుపేట ఏప్రిల్ 28 (ప్రజావాణి)**బాల్య వివాహాలు సామాజిక విపత్తని 18 ఏళ్లలోపు బాలికలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని తిమ్మారాయినిపహాడ్ గ్రామ సర్పంచ్ దారావత్ రమేష్ హెచ్చరించారు. చెన్నారావుపేట మండలం తిమ్మారాయినిపహాడ్ గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా, అంగన్వాడీ టీచర్ అరుణ కుమారి ఆధ్వర్యంలో సెక్టార్ స్థాయి చైల్డ్ సేఫ్టీ ప్రొటెక్షన్ సమావేశం నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్, తొలుత కిశోర బాలికలు, మహిళా సంఘాల సభ్యులు మరియు అంగన్వాడీ టీచర్లతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ...18 ఏళ్లు నిండకుండానే గర్భం దాల్చడం వల్ల తల్లి, బిడ్డ ఇద్దరి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది. ఇది బాలికల శారీరక, మానసిక ఎదుగుదలను దెబ్బతీస్తుందనీ బాల్య వివాహాలకు ఇష్టం అనే సాకు చెల్లదని, ఇటువంటి ఉదంతాలు పోక్సో యాక్ట్ -2012 కిందకు వస్తాయని ఆయన స్పష్టం చేశారు. గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహ ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే అంగన్వాడీ సూపర్వైజర్, సీడీపీఓ లేదా పోలీసులకు సమాచారం అందించాలనీ తెలిపారు. బడి మానేసిన పిల్లలను గుర్తించి, వారి వివరాలను ఎప్పటికప్పుడు సేకరించాలని, అనుమానం వస్తే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని టీచర్లకు సూచించారు. బాలికల చదువు మధ్యలో ఆగిపోకుండా చూడాలనీ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా పిల్లలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందనీ సర్పంచ్ దారావత్ రమేష్ అన్నారు. ?ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మంద విజయ్, ఐకేపీ సభ్యులు జ్యోతి, పుష్పలత, అంగన్వాడీ టీచర్లు బాలమేరి, మేరీ రాజ్యం, పుష్పలత, ఇందిరా, స్వర్ణ, కవిత, సుగుణ, సుజాత, ఆశా కార్యకర్తలు, ఆయమ్మలు శాంతమ్మ, అస్లీ, ఉమాదేవి, కిశోర బాలికలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా సంపత్ రావు ఏకగ్రీవంగా ఎన్నిక



**జమ్మికుంట ఏప్రిల్ 28 (ప్రజావాణి):**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బాసిర సంపత్ రావుఏకగ్రీవంగాఎన్నికయ్యారుతెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈనెల 23, 24,25 తేదీల్లో జరిగాయిఈ సభల్లో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారుసంపత్ రావు గత 30 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూనే ఆదర్శ రైతుగా ఉంటూ రైతాంగ సమస్యలపై ఉద్యమిస్తున్నారుసంపత్ రావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పోతినేని సుదర్శన్.తీగల సాగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వర్గ వెంకటరెడ్డి, మిల్కూరి వాసుదేవ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుదోపిడికి గురవుతున్న రైతులందరినీ ఐక్యం చేసిరైతాంగ సమస్యలపరిష్కారంకైఉద్యమిస్తానన్నారుజిల్లావ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారురాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు వరంగల్ లో రైతు డిక్లరేషన్ ప్రకటించిందని డిక్లరేషన్ లో చెప్పిన హామీలన్నీ అమలుపరచాలన్నారుఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చా రాజ్యం బాగుపడ్డది చరిత్రలో లేదన్నారుసరళీకృత ఆర్థిక విధానాలతో నానాటికి రైతుల పరిస్థితి దిగజారుతుందన్నారు. ఒకవైపు దేశంలో రైతాంగం ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆత్మహత్యల నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ప్రణాళిక బద్ధమైన, నిర్దిష్టమైన కార్యాచరణ ప్రకటించాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పెన్షన్ ప్రకటించి ఇవ్వాలన్నారు సన్నా చిన్నకారు రైతులకు ఉచితంగా ఎరువులు పురుగుమందులు అందించాలన్నారురాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు జిల్లాలో తెలంగాణ రైతు సంఘాన్ని పటిష్టం చేసి రైతులకు అండగా ఉంటామన్నారు


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# మంత్రి పదవి పోయినా తీరు మారని మాజీ మంత్రి అప్పలరాజు రాజకీయ పరిస్థితి..

● పెట్రోలు కొరత లేదని పెట్రోల్ బంకులో పెట్రోలు ను సరఫరా చేసిన ఎమ్మెల్యే గౌతు శిరీష

**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస నియోజక వర్గంలో నీ మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు తీరు పై పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అసహనము వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ నేతల తీరుపై పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే కారణమంటూ వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలను ఆమె కొట్టిపారేశారు. ఈ మేరకు ఒక పెట్రోల్ బంకు వద్ద ఆమె స్వయంగా పరిస్థితిని సమీక్షించి, మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి అయినా అప్పల రాజు పాటలు పాడడం పై మాజీ మంత్రికి మతి పోయిన విదంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అసత్య ప్రచారం పాటలు పాడుతూ తన గౌరవాన్ని గంగలో కలిపిన విషయము ఆయనకే దక్కుతుందని చెప్పక తప్పదని ఆమె అన్నారు. వైసీపీ "హైడ్రామా"పై ధ్వజం మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు పలాసలో అనవసరంగా హైడ్రామా చేస్తున్నారని శిరీష విమర్శించారు. "మతిలేని పార్టీ, గమ్యం లేని నాయకులు ఉన్న వైసీపీ.. రాష్ట్రంలో ఏ చిన్న సమస్య వచ్చినా దానికి చంద్రబాబు గారే కారణమని చెప్పడం అలవాటుగా మార్చుకుంది" అని ఆమె ఎద్దేవా చేశారు. నిజం తెలుసుకున్న ప్రజలు నిన్నటి రోజున వైసీపీ నాయకులు చేసిన తప్పుడు ప్రచారాన్ని నమ్మి ప్రజలు కొంత ఆందోళనకు గురయ్యారని, కానీ నేడు వాస్తవం ఏంటో అందరికీ అర్థమైందని ఆమె తెలిపారు. పెట్రోల్ బంకుల వద్ద ఎక్కడా భారీ క్యూ లైన్లు లేవని, సరఫరా సాధారణంగానే ఉందని ఆమె స్పష్టం చేశారు. అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా దేశానికి రావాల్సిన లోడ్లు కొంత ఆలస్యం కావచ్చుని, అంతేకానీ రాష్ట్రంలో ఎటువంటి కృత్రిమ కొరత లేదని వివరించారు.





అప్పలరాజుకు సూటి ప్రశ్న

"అప్పలరాజు గారు తన అనుచరులతో కలిసి పెట్రోల్ బంకుల వద్దకు వెళ్లి హంగామా చేశారు కదా.. మరి మీరు వెళ్ళినప్పుడు మీ బండిలో పెట్రోల్ పోయించుకునే వెళ్లారా? లేక బండి నెట్టుకుంటూ వెళ్లారా?" అని ఎమ్మెల్యే గౌతు శిరీష సూటిగా ప్రశ్నించారు. పెట్రోల్ అందుబాటులో ఉందన్న విషయాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని, వైసీపీ డ్రామాలను ఎవరూ నమ్మరని ఆమె పేర్కొన్నారు.

ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే వైసీపీ నేతలు ఇటువంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ప్రభుత్వం అన్ని అవసరాలను సక్రమంగా తీరుస్తుందని ఎమ్మెల్యే శిరీష భరోసా ఇచ్చారు.

# మహారాష్ట్రలో తెలుగు పాటలతో దుమ్ము లేపిన నవ యువకుడు..

● యువకుడి ప్రతిభకు ప్రశంసలు..

● క్రీడతో పాటు తెలుగు పాటలతో దుమ్ము నేపిన నవ నాయకులు విలాస్.



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 28:**కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రానికి చెందిన విలాస్ తన ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నాడు.... చదువును కొనసాగిస్తూ క్రీడలో ముందుంది ఆడుతూ అలాగే సంగీతంపై ఉన్న ఆసక్తితో బ్యాండ్లో పాల్గొంటూ తెలుగు పాటలతో ప్రేక్షకులను ఉగ్రరూతలూగిస్తున్నాడు.. ప్రస్తుతం మహారాష్ట్ర రాష్ట్రంలోని నాందేడ్ జిల్లా దెగ్లూర్ తాలూకా, బిలోలి లో గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో విలాస్ తన ప్రదర్శనతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.. తెలుగు పాటలతో దుమ్ము లేపుతూ ప్రేక్షకులను అలరించి మంచి ప్రశంసాలు అందుకున్నాడు.. చదువు మరియు అభిరుచిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న విలాస్ వంటి యువకులు మరి ఎంతో మందిని ఆదర్శంగా నిలుస్తారని గ్రామస్తులు అభినందిస్తున్నారు.. భవిష్యత్తులో అతను సంగీత రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు..

# పేద రైతుల భూముల జోలికొస్తే చూస్తూ ఊరుకోం

● సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,ఏప్రిల్ 28:**పట్టణంలో సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.వెంకట్ రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా పరిగి మండలం రాపోల్,కాళపూర్ గ్రామాలను సందర్శించి ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో 1197 ఎకరాలు భూములు కోల్పోతున్న రైతులను నాయకులు కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతుల అనుమతి లేకుండా,సరైన పరిహారం లేకుండా భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ప్రభుత్వ దౌర్జన్యానికి నిదర్శనమని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చేందుకు పేదల భూములను లాక్కొంటోందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా మరిచిపోయి,ఇప్పుడు రైతులపై బుల్డోజర్ పాలన కొనసాగిస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా వెంటనే భూమ్ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయకపోతే కాంగ్రెస్ రేవంత్ వానికి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. అనంతరం పరిగి పట్టణంలోని ఎన్ కే కన్వెన్షన్లో జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఎం.వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



కేంద్ర ప్రభుత్వంపై విమర్శిస్తూ పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను అదుపులో పెట్టడంలో పూర్తిగా విఫలమైందని,కార్పొరేట్ ప్రయోజనాల కోసం ప్రజలపై భారాన్ని మోపుతోందని విమర్శించారు. ధరల పెరుగుదల వల్ల పేద,మధ్యతరగతి ప్రజలు జీవన వ్యయ భారంతో నలిగిపోతున్నారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు–ఉపాధి, రైతు సంక్షేమం, పేదలకు భూముల పంపిణీ వంటి అంశాలలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తీవ్రంగా మండిపడ్డారు. ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసిన ప్రభుత్వం వెంటనే తన విధానాలను మార్చుకోవాలని హెచ్చరించారు. సిపిఎం



డిమాండ్స్,ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో భూముల స్వాధీనం తక్షణమే నిలిపివేయాలి

భూములు కోల్పోయిన రైతులకు తగిన పరిహారం,పునరావాసం కల్పించాలి

రైతుల అనుమతి లేకుండా ఎలాంటి భూమి సేకరణ చేయకూడదు పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి పేదలకు భూముల పంపిణీ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టాలి కార్మికులు,కూలీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్, కే శ్రీనివాస్,బుస్సా చంద్రయ్య, నరసమ్మ రామకృష్ణ,మంగమ్మ,సుదర్శన్ సతీష్, గోపాల్ రెడ్డి,వీరన్న, హబీబ్, సత్తయ్య,రఘురాం, నర్సింలు వెంకటయ్య, మహిపాల్ రెడ్డి సత్తయ్య సుశీల తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల కోసం పట్టభద్రత దినోత్సవ వేడుకలు

● రామరం గ్రామ సర్పంచి ఉషి గారి స్వామి.



**రాయపోల్ ఏప్రిల్ 28.(ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల్ రామారం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు పట్ట భద్రత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉషిగారి స్వామి హాజరై చిన్నారులతో మమేకమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలమేళా ద్వారా చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, విద్యతో పాటు సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో చిన్నారులు పాటలు, ఆటలు, చిత్రలేఖనం వంటి విభిన్న కార్యక్రమాల్లో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. గ్రామ ప్రజలు మహిళలు కూడా చిన్నారుల ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ, పంచాయతీ కార్యదర్శి బాలయ్య, అంగన్‌వాడీ టీచర్ సరస్వతి, ఆయా రేణుక,వార్డు సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామచంద్ర స్వామివారి కళ్యాణ ముత్యాల తలంబ్రాలు పంపిణీ

● శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నీలిమ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన కోటిగోటి తలంబ్రాల భక్త బృందం

● రామదాసు తిరుపతి పంపించిన



**జమ్మికుంట ఏప్రిల్ 28 (ప్రజావాణి)** మంగళవారం రోజున ఉదయం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నీలిమ దంపతులను నయీమ్ నగర్ కోటిగోటి తలంబ్రాల భక్త బృందం మర్యాదపూర్వకంగా కలిసి వారికి శ్రీరామదాసు భక్త మండలి చెల్పూర్ జయశంకర్ భూపాలపల్లి రామదాసు తిరుపతి పంపించిన భద్రాచల సీతారామచంద్ర స్వామివారి కళ్యాణ ముత్యాల తలంబ్రాలను అందించడం జరిగినదిఈ సందర్భంగా స్థానిక దేవాలయ అభివృద్ధికిఎమ్మెల్యే సహకారాన్ని కోరడం జరిగినదిముత్యాల తలంబ్రాలు అందడం చాలా సంతోషకరమని ఎమ్మెల్యే దంపతులుపేర్కొన్నారుకార్యక్రమంలో కర్ర శ్రీమతి రెడ్డి లక్కాకుల రమాదేవి లలిత వట్టే మాధవరెడ్డినల్ల సత్యనారాయణ పాల్గొన్నారు

# సుశ్రుత గ్రామీణ వైద్యుల 9వ వార్షికోత్సవం...

● పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28:**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆర్.ఎం.పి డాక్టర్ల 9వ వార్షికోత్సవ మహాసభలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆర్.ఎం.పి ఒ పి.ఎం.పి డాక్టర్ల సేవలను ఆయన ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించడంలో ఆర్.ఎం.పి డాక్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గ్రామీణ వైద్యుల హక్కులు సాధించు కునేందుకు ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



ఆర్.ఎం.పి ఒ పి ఎం పి లకు అధికారిక గుర్తింపు ఇవ్వాలని , వారి భవిష్యత్తు భద్రత కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్య రంగంలో శిక్షణ , నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం అవసరమని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో గ్రామీణ వైద్యుల బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. ప్రభుత్వం తీసుకొస్తున్న ఆరోగ్య పథకాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో ఆర్.ఎం.పి డాక్టర్లు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆర్.ఎం.పి ఒ పి.ఎం.పి సంఘాల నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు , వైద్యులు సిబ్బంది పెద్ద సంఖ్యలో గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు. ఈ మహాసభలో గ్రామీణ వైద్యుల సమస్యలు , హక్కులు , గుర్తింపు అంశాలపై చర్చించడం జరిగిందని , వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# సంతాప సభలో పాల్గొన్న బీసీ జెఏసి రాష్ట్ర నాయకులు తెలంగాణ కొమురయ్య



**ప్రజావాణి శాయంపేట:**మండలం గ్రామంలో బంక రమేష్ శారద జ్యువెలరీ షాప్ వృత్తి చేసుకుంటూ జీవనం సాగించేవారు కొన్ని రోజుల క్రితం శారద గుండె ఆపరేషన్ రెండుసార్లు జరిగినది అయినా మళ్లీ గుండె నొప్పి రావడంతో వారం రోజుల క్రితం నిమ్స్ హాస్పటల్ కి తీసుకువెళ్లారు మళ్లీ సర్జరీ చేస్తామని డాక్టర్లు చెప్పారు చెప్పిన కొద్ది సమయం లోనే గుండె నొప్పి స్ట్రోక్ వచ్చి చనిపోవడం జరిగినది, శారద సొంత గ్రామం శాయంపేట గృహానికి తీసుకువచ్చారు ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ కొమురయ్య వారి ఇంటి వద్దకు వచ్చి వారి ఆత్మ శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపన్న తెలుపుతు, వారి భర్త బంక రమేష్ కమ్యూనిస్టు పార్టీ యు సి సి ఆర్ ఎం ఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన నాయకుడు కామ్రేడ్ వారి భార్య శారదకు జోహార్లు జోహార్లు అంటూ నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు నాగలగాని వీరన్న, రాజు, రమేష్, శివ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా భరోసా టీం అవగాహన సదస్సు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 28** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సీపీ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక (90 రోజుల కార్యాచరణ)లో భాగంగా భరోసా టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం పెద్దపల్లి గ్రామీణ ప్రాంతంలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల మరియు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరోసా టీం సభ్యులు మాట్లాడుతూ, ఆధునిక సమాజంలో మాయమాటలతో అమ్మాయిలు, మహిళలను మోసం చేసే ఘటనలు పెరుగుతున్నాయని, ఇటువంటి నేరాలను అరికట్టడంలో ప్రజల పాత్ర అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద పరిస్థితులను వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. పిల్లల పెంపకంలో లింగ వివక్షత లేకుండా సమానత్వం పాటించాలని, బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని వివరించారు. అలాగే సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న దుర్వినియోగాలపై విస్తృత అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల వినియోగం సమాజానికి హానికరమని, ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల బాధితులు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. తెలియని నంబర్ల నుండి వేధింపులు ఎదురైనప్పుడు లేదా ఎవరైనా మహిళలపై అసభ్యంగా ప్రవర్తించినప్పుడు భయపడకుండా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. భరోసా సెంటర్ సేవలు, మహిళలు మరియు పిల్లలకు అందిస్తున్న సహాయం, కౌన్సెలింగ్, న్యాయ సహాయం, మరియు పోక్సో (పోక్సో ) చట్టం గురించి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భరోసా సెంటర్ ఇంచార్జ్ ఎస్ఐ ఎం. లావణ్య, కోఆర్డినేటర్ ఒ కౌన్సిలర్ కె. ఆశ్రిత, లీగల్ సపోర్ట్ పర్సన్ ఎం. సంధ్యారాణి, సపోర్ట్ పర్సన్స్ ఎం.డి. ఆస్మా, ఎ.ఎన్.ఎం వి. భారతి తదితరులు పాల్గొన్నారు.






# అక్రమ గుడుంబా వ్యాపారం. ప్రజల ప్రాణాలతో చెలగాటం.

**గుంజపడుగు. మన ప్రజావాణి.** మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ఒ వ్యాపారి గుడంబాగు కావలసిన పదార్థాలను మంచిర్యాల నుండి గోదావరిఖని నుండి బెల్లం. పటిక తీసుకువచ్చి గ్రామాలలో కొంతమందికి అమ్ముతూ లక్షల రూపాయలు సంపాదించుకుంటున్నారు అధికారులు చూసి చూడనట్టు పట్టించుకోకపోవడం చాలా బాధాకరం కుటుంబ తయారు కేంద్రాలు ఏర్పడి గూడంబాను చౌక ధరల కుఅమ్ముతున్నారు చట్ట విరుద్ధంగా సాగుతున్న ఈ వ్యాపారంలో వ్యాపారులు ఇలా ప్రజలను నష్టపెట్టి వ్యాపారం పేరుతో ఇలా వ్యాపారులు లక్షల సంపాదించు కుంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి గు డుంబా స్థావరాలపై కన్నేసి వాటికి చెక్ పెట్టేయాలని ప్రజలు కోరుతున్నారు

# మే 10న హైదరాబాద్ కు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ రాక

- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు సూచనలతో రాష్ట్ర మెడికల్ సెల్ ఆధ్వర్యంలో భారీ జన సమీకరణలు
- బిజెపి తెలంగాణ రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఏప్రిల్ 28:**మే 10న హైదరాబాద్ కు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనను విజయవంతం చేయాలనీ తెలంగాణ రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి తెలిపారు,మంగళవారం వికారాబాద్ లో మీడియా ప్రతినిధులతో వారు మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల తరువాత భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి రావడం ఎంతో ప్రత్యేకతను సంతరించుకుంటుందని,మే 10 సాయంత్రం 5:గంటలకు హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరగబోయే భారీ బహిరంగ సభకు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నారపనేని రామచంద్ర రావు సూచనల మేరకు రాష్ట్ర మెడికల్ సెల్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల వారిని మరియు వికారాబాద్ జిల్లాలోని పరిగి,తాండూర్, వికారాబాద్ లో వైద్య వృత్తిలో ఉన్నవారు మరియు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ సెల్ జిల్లా నాయకులు పి.నర్సిములు,డాక్టర్ రాములు,యాదయ్య జిల్లా మీడియా సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని మున్సిపల్ ఉద్యోగులకు కనీస భద్రత కల్పించాలి

- దాడికి పాల్పడ్డ వ్యక్తిని శిక్షించాలి




**జమ్మికుంట ఏప్రిల్ 28 (ప్రజావాణి):**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో దాడికి పాల్పడ్డ వ్యక్తిని శిక్షించాలని నిరసిస్తూ మంగళవారం నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ రాజిరెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ కార్పొరేటర్ భర్త మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ పై దాడి చేయడం జరిగిందని నిరసన తెలుపడం జరిగిందన్నారుదాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని మున్సిపల్ ఉద్యోగులకు కనీస భద్రత కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వాణి భాస్కర్ శ్రీనివాస్ వార్డ్ ఆఫీసర్లు పలువులు పాల్గొన్నారు.

# ఖబడ్దార్ ఒంటెద్దు నరసింహారెడ్డి మంత్రి ఉత్తమ్ పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు.

- ఉత్తమ్ పై అనుచిత వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలి:




**చిలుకూరు ఏప్రిల్ 28(ప్రజావాణి):** చిలుకూరు మండల కేంద్రంలో చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కీతా వెంకటేశ్వర్లు చిలుకూరు మండల పార్టీ జనరల్ సెక్రటరీ పిండ్రాతి హనుమంతరావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మంత్రి పై ఒంటెద్దు నరసింహారెడ్డి చేసిన నిరాధారమైన, అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.అవాకులు చవాకులు మానుకో రాజకీయ ఉనికి కోసం అబద్ధాలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల అభివృద్ధి కోసం మంత్రి చేస్తున్న కృషిని చూసి ఓర్వలేకనే ఇలాంటి కుట్రలు చేస్తున్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రాజకీయ లాభాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. అభివృద్ధికి అడ్డుపడే ఇలాంటి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తెలిపారు.

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నీ విమర్శించే అర్హత నీకు లేదు ఒంటెద్దు నరసింహారెడ్డి

- గరిడేపల్లి మండలం సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గుండు రామంజిగౌడ్



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 28** గరిడేపల్లి మండల కేంద్రంలో మంగళవారం పత్రికాముఖంగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గుండు రామంజిగౌడ్ మాట్లాడుతూ ఒంటెద్దు నరసింహారెడ్డి నువ్వు ఒక బీఆర్ఎస్ నాయకునివా లేక ఏమన్నా బ్రో కరువా అసలు మా నాయకుని మీద నువ్వు దేంట్లో పోల్తావు అసలు ఆయనకి నీకు పోలికేంటీ మా సార్ ని విమర్శించే స్థాయా నీది నరసింహారెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు లేదంటే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుంది మా సార్ కి నీకు నక్కకి నాగలోకానికి తేడా ఉంది మచ్చలేని మా నాయకుని మీదనా నువ్వు మాట్లాడేది కనీసం జనక్షేత్రంలో వార్డు నెంబర్ గా కూడా గెలవలేనోనివీ నువ్వు ! వేలకోట్లు అభివృద్ధి తీసుకొచ్చి హుజూర్నగర్ నియోజకవర్గాన్ని కనీ విని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తుంటే నీ కండ్లు కనబడటం లేదా చెవులు వినపడటం లేదా వందల కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్లు ఎర్రగట్టు దగ్గర వ్యవసాయ క్షేత్రం అయితే నేమి మన రామస్వామి గుట్ట దగ్గర 2160 ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇస్తున్నారంటే మేము ధైర్యంగా చెప్తున్నాం మా ఉత్తమ కుమార్ రెడ్డి సలవే అని ఈరోజు ప్రతి ఇంట్లో సన్నబియ్యం ఇస్తున్నారంటే అది కేవలం మా ఉత్తమ అన్న సలవే ప్రతి ఒక్క పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడాలని మా ఉత్తమన్న తపన ఇంకా చెప్పుకుంటు పోతే వందల కోట్లుతో హుజూర్నగర్ నియోజకవర్గాన్ని ప్రతి విలేజ్ లోసిసి రోడ్లు డ్రైనేజీలు స్కూల్ బిల్డింగులు గ్రామపంచాయతీ బిల్డింగులు ఎస్సీ కమిటీ హాల్ మెయిన్ ఊర్లలో సబ్ స్టేషన్ లు గ్రంథాలయాలు వెటర్నరీ హాస్పిటల్స్ ఇంకా హుజూర్నగర్ గవర్నమెంట్ హాస్పిటల్ 50 కోట్లతో మిషన్స్ తీసుకొచ్చి సుందరీకరణంగా తీర్చి దిద్దిండు అది నీకు కనపడట్లేదా ఏ ఊరికి ఏమి అభివృద్ధి కావాలన్నా చేస్తుంటే ఇంకా మాకేం కావాలి !నరసింహారెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు నరిసింహారెడ్డి నువ్వు మాట్లాడిన మాటలు బేసరతుగా వెనుకకి తీసుకొని క్షమాపణ చెప్పాలి లేదంటే నీకు తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుంది గుర్తు పెట్టుకో ఇది మేము నీకు హెచ్చరిస్తున్నమనుకో లేదంటే మంచితనంగా చెప్తున్నాం అనుకో నీకు చెప్తున్నం తర్వాత జరిగే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి నరసింహారెడ్డి ఏదైనా ఆలోచించి మాట్లాడటం నేర్చుకో అసలు అక్రమ సంపాదన అంటున్నావ్ రుజువు చేస్తావా మా నాయకుడి మీద మేము బహిరంగ చర్చకు వస్తాం టైం నువ్వే చెప్పు ప్లేస్ నువ్వే చెప్పు డేట్ నువ్వే చెప్పు ఎప్పుడైనా ఎక్కడైనా రడీ గుర్తుపెట్టుకో నీకిది ఫస్ట్ అండ్ లాస్ట్ చెప్పేది తర్వాత నీ ఇష్టం అంటూ ఒంటెద్దు నరసింహారెడ్డి పై విరుచుకుపడ్డారు

# ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని

- రైల్వే రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంకు రైల్వే గేట్ మూసివేయడానికి తీర్మానం
- మున్సిపల్ కార్యాలయం లో అత్యవసర సమావేశం
- మున్సిపల్.చైర్మెన్.మొలగుప్రశాంత్ వైస్ చైర్మన్ జావిద్







**జమ్మికుంట ఏప్రిల్ 28 (ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో రైల్వే రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంకు రైల్వే గేట్ మూసివేయడానికి తీర్మానం సమర్పించగాప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ మొలగు ప్రశాంత్ కుమార్(దిలీప్), పాలకవర్గం ఆమోదించారు. మంగళవారం మున్సిపల్ చైర్మెన్ మొలగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం లో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ భారతీయ రైల్వే సాధారణ నియమాలను అనుసరించి లెవెల్ క్రాసింగ్ లను తొలగించి రద్దీ నియాత్రణ చేయు లక్ష్యంతో సౌత్ సెంట్రల్ రైల్వే జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మడిపల్లి క్రాస్ రైల్వే లెవల్ క్రాసింగ్ గేట్ రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణంను చేయుటకు గేటు మూసివేయడానికి కౌన్సిల్ సభ్యులు ముందు తీర్మాణం సమర్పించగా ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ పనులు పూర్తి చేసిన పిదప మాత్రమే రైల్వే లెవెల్ క్రాసింగ్ గేటును మూసివేయుటకు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించిన్నట్లు చైర్మెన్ ప్రశాంత్ కుమార్ తెలిపారుఇట్టి ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన వివరాలు సెంట్రల్ రైల్వే జోన్ ఖాజీపేట వారికి డిపీఆర్ ఇతర వివరాలు మున్సిపల్ కార్యాలయంలో అందించాలని కోరినట్లు ఆయన తెలిపారు ప్రజల సౌకర్యార్థం మున్సిపాలిటీ అభివృధి మనందరి బాధ్యత అని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి టిపివో శ్రీధర్ సీనియర్ అసిస్టెంట్ వాణీలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నిజాలు వెలుగులోకి తెచ్చిన ఆంధ్రజ్యోతి విలేకర్ జగన్ మోహన్ రెడ్డి హత్యను ఖండించిన జర్నలిస్టుల సంఘాలు

- నిరసనగా పలాసలో అన్ని జర్న లిస్టుల సంఘాలు పాల్గొన్నాయి
- విలేకరి జగన్మోహన్ రెడ్డి హత్యకు నిరసనగా పలాస లో జర్నలిస్ట్ ల నిరసన.
- కాశీబుగ్గ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు..
- ఆ తర్వాత కాశీబుగ్గ డిస్పీ కు వినతి పత్రము ఇచ్చారు.









**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ప్రజలు సమస్యలు పరిష్కారం కోసం నిత్యము కలము పట్టుకుని వార్తలు రాస్తున్న విలేకరులు కు రక్షణ లేకుంగా పోయిందని పలాస కాశీబుగ్గ లోని అన్నిజర్న లిస్టు సంఘాలు అవేదన వ్యక్తము చేశారు.. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వి. కోట మండల ఏబీఎన్ విలేకరి జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యను నిరసిస్తూ పలాస నియోజకవర్గం లోని జర్నలిస్ట్ లు పలాస – కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఏపీయుడబ్ల్యూజే ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టులు గళమెత్తాయి. మంగళవారం ఉదయం వాకింగ్‌కు వెళ్లి వస్తుండగా దుండగులు కత్తులతో దాడి చేసి ఆయన్ను అత్యంత హేయంగా చంపడాన్ని ఏపీయుడబ్ల్యూజే పలాస ప్రెస్ క్లబ్ లు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు తీవ్రంగా ఖండించాయి.శ్రీగంధం చెట్ల అక్రమ రవాణాపై వార్తలు రాసినందుకే ఈ దారుణానికి ఒడిగట్టారని జర్నలిస్టులు మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కాశీబుగ్గ లో మాహాత్మ గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టిన అనంతరం, కాశిబుగ్గ డిఎస్పి టి భవాని కు వినతిపత్రం అందజేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలి:ఈ సందర్భంగా ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు డి మహరణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సిహెచ్ జగదీష్ మాట్లాడుతూ శ్రీగంధం చెట్ల అక్రమ రవాణాపై వరుస కథనాలు రాసిన నేపథ్యంలో ఆంధ్రజ్యోతి విలేకరిని హత్య చేయడం దారుణం అన్నారు హత్య చేసిన వారిని కూటమి ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు, రాష్ట్రంలో జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు,ప్రభుత్వం జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు. మృతుడు జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజం లో జరుగుతున్న అక్రమాలను ప్రశ్నిస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని ఆవేదన వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ప్రతి జర్నలిస్టుకు ఒక గన్‌మెన్ కావాల్సిన పరిస్థితి వస్తుందేమో అనిపిస్తోంది. జగన్మోహన్ రెడ్డిని చంపిన నిందితులపై కఠిన కేసులు నమోదు చేయాలి. జర్నలిస్టుల రక్షణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలి” అని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యకమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా విలేకరులు హరి నారాయణ, అశోకు నారాయణ నాని భుజంగరావు ,నేతాజీ జయంత్, చిట్టి ,భీమారావు రవి , ఎన్.చందన్ రావు, మోహన్ భాస్కరరావు అంజి రూప్ సుందర్ సత్యం కుమార్ మేఘన కృష్ణ రమేష్ రవీంద్ర రవిలు ఉన్నారు.

# తుర్కపల్లి మండలంలో పర్యటించిన ప్రభుత్వ విప్...

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఐలయ్య.
- పోలీసులకు,విలేకరులకు తెల్ల టోపిలు పంపిణీ.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28**యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో విద్యుత్ సరఫరాను మెరుగుపరచే లక్ష్యంతో నిర్మించనున్న సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసి , రైతులకు మద్దతుగా పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమం ద్వారా స్థానిక రైతులకు తక్షణ సౌకర్యాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. అలాగే వీరారెడ్డి పల్లి , తిరుమలపూర్ , తుర్కపల్లి , ముల్కలపల్లి గ్రామాల్లో కూడా పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి , రైతుల పంటలకు న్యాయ మైన ధరలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి , విలేకరులకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రక్షణార్థం తెల్ల టోపీలను పంపిణీ చేశారు. ప్రజల సేవలో నిమగ్నమైన వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల అనంతరం దయ్యంబండ తండాలో జరిగిన గ్రామ దేవతల పండుగ వేడుకల్లో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ గౌరవం ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమాల్లో స్థానిక నాయకులు , అధికారులు , రైతులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఉపాధి హామీ చట్ట రక్షణకు ఉద్యమిద్దాం: ములకలపల్లి రాములు పిలుపు




**చిలుకూరు ఏప్రిల్ 28( ప్రజావాణి ):**దేశవ్యాప్తంగా వామపక్ష ఉద్యమాలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చిలుకూరు మండల ఏడవ మహాసభ బేతోవోలు గ్రామంలో రైతు వేదికలో జరిగింది ఈ మహాసభకు ముఖ్య అతిథిగా రాములు హాజరై మాట్లాడుతూ పేదలకు వరం లాంటి ఈ చట్టాన్ని కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ రద్దుచేసి వి బి జి రాంజీ అనే పేరుతో పథకాన్ని తెచ్చారని ఆయన విమర్శించారు ఈ పథకం పేదలకు వ్యతిరేకమైందని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టరక్షణకు అందరూ కలిసి పోరాడాలని ఆయన అన్నారు. ఈ దేశంలో ఉన్న కార్మికులను రైతులని మోసం చేసి చివరకు వ్యవసాయ కార్మికులను కూడా మోడీ మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జిరాంజీ పథకాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఉపాధి పని ప్రదేశంలో పనిచేస్తున్న కూలీలకు రెండుసార్లు ఫోటో వల్ల తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారని ఆన్లైన్ ఫోటో పద్ధతిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యూపీ వన్ ప్రభుత్వంలో కమ్యూనిస్టులు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ సర్కారు మళ్లీ పునర్దించకుంటే మోడీ గద్దె దిగేంతవరకు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి,నడిగూడెం మండల కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ ,కొండాపురం గ్రామ సర్పంచ్ కత్తి బాబు,చిలుకూరు మండల అధ్యక్ష కార్యదర్శులు గట్టు లింగయ్య నారసాని వెంకటేశ్వర్లు కొండాపురం గ్రామం మాజీ ఉపసర్పంచ్ లింగం మల్లయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు గద్దపాటి నాగమణి సిఐటియు మండల కన్వీనర్ గద్దపాటి కిరణ్ సుందరయ్య మాతంగి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా గట్టు లింగయ్య నారసాని వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు

# లక్నో టీమ్‌లో ముదురుతున్న కెప్టెన్సీ లొల్లి.. పంత్ పని అయిపోయిందా?






ఐపీఎల్ 2026 సీజన్ లక్నో సూపర్ జెయింట్స్ (లా+) జట్టుకు ఒక పీడకలలా మారుతోంది. ఆడిన 8 మ్యాచ్‌లలో కేవలం రెండింటిలో మాత్రమే గెలిచి, పాయింట్ల పట్టికలో అట్టడుగున (10వ స్థానం) నిలిచింది. జట్టు ప్రదర్శనతో పాటు కెప్టెన్ రిషభ్ పంత్ ఫామ్ కూడా ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ ప్లేయర్ వసీం జాఫర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. పంత్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించాలని ఆయన డిమాండ్ చేయడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వసీం జాఫర్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ లక్నో జట్టు పరిస్థితిపై ఘాటుగా స్పందించారు. “రిషభ్ పంత్‌పై కెప్టెన్సీ భారం ఎక్కువగా ఉంది. దీనివల్ల అతను బ్యాటర్‌గా రాణించలేకపోతున్నాడు. అతన్ని కేవలం ఒక ప్లేయర్‌గా మాత్రమే ఆడేందుకు స్వేచ్ఛనివ్వాలి. అతనికి పూర్తి స్వేచ్ఛనిస్తేనే మ్యాచ్‌లు గెలిపించగలుగుతాడు. నా దృష్టిలో ఎయిడెన్ మార్‌క్రమ్ లక్నోకు సరైన కెప్టెన్. అతను మానసికంగా చాలా ధృడంగా ఉంటాడు, సౌతాఫ్రికా జట్టును అద్భుతంగా నడిపించిన అనుభవం అతనికి ఉంది. ఆటగాళ్ల నుంచి అత్యుత్తమ ప్రదర్శనను ఎలా రాబట్టాలో మార్‌క్రమ్‌కు బాగా తెలుసు” అని జాఫర్ అభిప్రాయపడ్డారు. ఈ సీజన్ లో లక్నో సూపర్ జెయింట్స్ ప్రదర్శన అత్యంత దారుణంగా ఉంది. ఆడిన 8 మ్యాచ్‌లలో ఏకంగా 6 మ్యాచ్‌లలో ఓటమి పాలైంది. కేవలం 4 పాయింట్లు, -1.106 నెట్ రన్ రేట్ తో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది. లక్నో జట్టు ఇప్పుడు ఆటలో ఎక్కడా ఐక్యత ఉన్నట్లు కనిపించడం లేదని, మైదానంలో ఆటగాళ్లు పూర్తిగా చెల్లాచెదురై పోతున్నారని జాఫర్ విమర్శించారు. ఒకవేళ తను గనుక డగౌట్‌లో ఉంటే, మొదటి పనిగా మార్‌క్రమ్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో లక్నో ప్లేఆఫ్స్ చేరుకోవడం దాదాపు అసాధ్యం. జట్టు ఇంకా 6 లీగ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఒకవేళ అద్భుతం జరిగి ఆ 6 మ్యాచ్‌లలో గెలిచినా జట్టుకు 16 పాయింట్లు మాత్రమే వస్తాయి. కానీ, దారుణమైన నెట్ రన్ రేట్ వల్ల 16 పాయింట్లు వచ్చినా టాప్-4 లో చోటు దక్కించుకోవడం చాలా కష్టం. బ్యాటింగ్‌లో పంత్ ఫామ్ కోల్పోవడం, బౌలింగ్‌లో పస లేకపోవడం జట్టును పీడిస్తున్నాయి. ఒకవేళ యాజమాన్యం జాఫర్ సలహాను పాటిస్తే, సీజన్ చివరి దశలోనైనా లక్నో గెలుపు బాట పడుతుందేమో చూడాలి.

# నాడు ఐపీఎల్ హిస్టరీలోనే డేంజరస్ బ్యాటర్.



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ అనేక సంచలనాలకు వేదికవుతోంది. మైదానంలో పరుగుల వరద పారుతున్నా, ఒకప్పుడు బౌలర్లను వణికించిన ఒక స్టార్ ఆటగాడు మాత్రం ఇప్పుడు దారుణంగా విఫలమవుతున్నాడు. భారీ ధర పలికిన ఈ ఆటగాడి పేలవ ప్రదర్శన చూస్తుంటే, వచ్చే ఏడాది వేలంలో అతడిని కొనేవారే ఉండరన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

వెస్టిండీస్ విధ్వంసకర వీరుడికి ఏమైంది?

మనం మాట్లాడుకుంటున్నది వెస్టిండీస్ స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ నికోలస్ పూరన్ గురించి. ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగంగా పరుగులు సాధించే ఆటగాళ్లలో పూరన్ ఒకడు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టు అతడిపై ఉంచిన నమ్మకం, వెచ్చించిన కోట్లు అన్నీ ఇన్నీ కావు. కానీ, ఈ సీజన్‌లో అతడి బ్యాట్ పూర్తిగా మూగబోయింది. మైదానంలోకి రావడం, తక్కువ పరుగులకే వెనుదిరగడం అతడికి పరిపాటిగా మారింది. 2026 సీజన్ ఆరంభానికి ముందే లక్నో జట్టు అతడిని భారీ ధరకు అట్టిపెట్టుకుంది, కానీ ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో పూరన్ విఫలమయ్యాడు.

భారీ జీతం.. చెత్త ప్రదర్శన..

నికోలస్ పూరన్ ప్రతిభను గుర్తించి లక్నో సూపర్ జెయింట్స్ యాజమాన్యం అతడికి ఏకంగా 21 కోట్ల రూపాయల భారీ పారితోషికాన్ని అందించింది. గత సీజన్లలో మెరుపులు మెరిపించిన పూరన్, ఈసారి మాత్రం లక్నో పాలిట శాపంగా మారాడు. ప్రస్తుత సీజన్‌లో ఇప్పటివరకు 8 మ్యాచ్‌లు ఆడిన పూరన్, కేవలం 82 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇందులో దారుణమైన విషయం ఏమిటంటే, అతడి సగటు కేవలం 10.25 మాత్రమే ఉండగా, స్ట్రైక్ రేట్ 81.19 కి పడిపోయింది. భారీ హిట్టర్‌గా పేరున్న ఆటగాడు కనీసం బంతిని సరిగ్గా కనెక్ట్ చేయలేకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గత సీజన్ వైభవం మాయం..

2025 సీజన్‌లో పూరన్ ఆడిన తీరు అద్భుతం. అప్పట్లో 14 మ్యాచ్‌ల్లో 43.67 సగటుతో 524 పరుగులు చేశాడు. దాదాపు 196 స్ట్రైక్ రేట్‌తో బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఆ సీజన్‌లో 5 అర్ధ సెంచరీలు చేయడమే కాకుండా, 45 ఫోర్లు, 40 సిక్సర్లు బాదాడు. ఆ ప్రదర్శన చూసే యజమాని సంజీవ్ గోయెంకా అతడి జీతాన్ని 16 కోట్ల నుంచి 21 కోట్లకు పెంచారు. కానీ ఇప్పుడు పెరిగిన జీతానికి తగ్గట్టుగా ప్రదర్శన పాతాళానికి పడిపోయింది.

వచ్చే సీజన్‌లో అన్-సోల్డ్ ముప్పు?

ప్రస్తుతం 31 ఏళ్ల వయసులో ఉన్న పూరన్, తన కెరీర్‌లోనే అత్యంత గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నాడు. లక్నో జట్టు అతడిని వచ్చే సీజన్ కంటే ముందే విడుదల చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఒకవేళ పూరన్ వేలంలోకి వస్తే, ప్రస్తుత ఫామ్‌ను దృష్టిలో ఉంచుకుని ఏ ఫ్రాంచైజీ కూడా అంత భారీ మొత్తాన్ని వెచ్చించడానికి సిద్ధంగా ఉండకపో పూరన్ అమ్ముడుపోకుండా మిగిలిపోయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.

# ఆరెంజ్ క్యాప్ రేసులో కింగ్ కోహ్లీ జంప్.



ఐపీఎల్ 2026 సీజన్ రసవత్తరంగా సాగుతోంది. మైదానంలో ఫోర్లు, సిక్సర్ల వర్షం కురుస్తుంటే.. మరోవైపు బ్యాటర్ల మధ్య ఆరెంజ్ క్యాప్ కోసం పోరు క్లైమాక్స్ రేంజ్‌కు చేరుకుంది. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగిన 39వ మ్యాచ్ తర్వాత ఈ జాబితాలో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నాయి. కింగ్ కోహ్లీ తన పరుగుల వేటను కొనసాగిస్తూ టాప్ 5లోకి దూసుకొచ్చారు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ కేవలం 15 బంతుల్లోనే 23 పరుగులు చేసి అజేయంగా నిలిచారు. ఈ చిన్న ఇన్నింగ్స్‌తోనే ఆయన ఆరెంజ్ క్యాప్ జాబితాలో నాలుగో స్థానానికి చేరుకున్నారు. ఈ క్రమంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర బ్యాటర్ హెన్రిక్ క్లాసెన్, గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను ఆయన వెనక్కి నెట్టేశారు. 8 మ్యాచ్‌లలో 58.50 సగటుతో 351 పరుగులు చేసిన కోహ్లీ, మరోసారి తనేంటో నిరూపించుకున్నారు.ాద్ ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాటింగ్ చూస్తుంటే ముచ్చటేస్తోంది. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ ఆయన తల పైనే మెరుస్తోంది. ఆడిన 8 మ్యాచ్‌లలో 380 పరుగులు చేసిన అభిషేక్, 212కు పైగా స్ట్రైక్ రేట్‌తో బౌలర్లను వణికిస్తున్నాడు. క్లీన్ హిట్టింగ్‌తో పరుగుల వరద పారిస్తున్న అభిషేక్, ప్రస్తుతం ఈ సీజన్‌లో అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్‌గా నిలిచాడు. జాబితాలో రెండో స్థానంలో ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ కె.ఎల్ రాహుల్ ఉన్నారు. ఆయన 8 మ్యాచ్‌లలో 358 పరుగులు చేసి అభిషేక్ శర్మకు గట్టి పోటీ ఇస్తున్నారు. ఇక మూడో స్థానంలో 15 ఏళ్ల వండర్ బాయ్ వైభవ్ సూర్యవంశీ ఉండటం విశేషం. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న ఈ కుర్రాడు 234 స్ట్రైక్ రేట్‌తో 357 పరుగులు చేసి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. చిన్న వయసులోనే ఇంతటి పరిణతితో ఆడటం క్రికెట్ పండితులను సైతం మంర తముగ్ధులను చేస్తోంది.

# మీరు లోన్ ఈఎంఐ చెల్లించకుంటే ఎంత పెనాల్టీ పడుతుంది?




బ్యాంకు పర్సనల్ లోన్, హోమ్ లోన్ తీసుకుంటే క్రమం తప్పకుండా ఈఎంఐలు చెల్లించడం తప్పనిసరి ఒక వేళ చెల్లించని పక్షంలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది. అయితే మీరు ఒక నెల పాటు మీ గృహ రుణ జువీ×ని సకాలంలో చెల్లించలేకపోతే భయపడాల్సిన అవసరం లేదు. ఇది తరచుగా జీతం ఆలస్యం, ఊహించని ఖర్చులు లేదా వైద్య అత్యవసర పరిస్థితుల కారణంగా జరుగుతుంది. జువీ× గడువు తేదీ ముగిసిన వెంటనే బ్యాంక్ వ్యవస్థ మీ ఖాతాను గడువు ముగిసినట్లు చూపించడం ప్రారంభిస్తుంది. ప్రారంభంలో మీకు టెక్స్ట్ సందేశం లేదా ఇమెయిల్ ద్వారా రిమైండర్ అందుతుంది. ఆలస్యం మరికొన్ని రోజులు కొనసాగితే బ్యాంక్ కలెక్షన్ బృందం కాల్ చేసి కారణాన్ని విచారించవచ్చు.

ఈ ఆలస్యానికి బ్యాంక్ ఆలస్య చెల్లింపు ఛార్జీ లేదా జరిమానా వడ్డీని విధిస్తుంది. ఈ మొత్తం బ్యాంక్, రుణ ఒప్పందాన్ని బట్టి మారుతుంది. ఇది సాధారణంగా బాకీ ఉన్న జువీ×పై అదనపు వడ్డీగా జోడిస్తారు. ఆలస్యం ఎంత ఎక్కువగా ఉంటే ఛార్జ్ అంత ఎక్కువగా ఉంటుంది. ఆలస్యం జరిగితే వీలైనంత త్వరగా చెల్లించడం మంచిది. ఇది కూడా చదవండి: ఒక బ్యాంకులో ఎన్ని లక్షలు ఉంచాలో మీకు తెలుసా..? నియమాలు ఏంటిఒకే ఒక్క జువీ× ఆలస్యం వల్ల తమ క్రెడిట్ స్కోరు తగ్గుతుందని ప్రజలు తరచుగా భయపడతారు. అయితే బ్యాంకులు సాధారణంగా జువీ× 30 రోజుల కంటే ఎక్కువ ఆలస్యం అయితే మాత్రమే క్రెడిట్ బ్యూరోలకు సమాచారాన్ని నివేదిస్తాయి. మీరు ఒక నెలలోపు బ్యాలెన్స్‌ను తిరిగి చెల్లిస్తే దాని ప్రభావం పెద్దగా ఉండదు. అయితే, జువీ×లు పదే పదే ఆలస్యం అయితే, మీ జ×దీ×ా స్కోరు వేగంగా పడిపోవచ్చు. భవిష్యత్తులో కొత్త రుణం పొందడం కష్టమవుతుందిబ్యాంకు ఆ ఇంటిని తిరిగి స్వాధీనం చేసుకోగలదా? ఈఎంఐ మిస్ అయిన వెంటనే ఇంటిని లీగల్ నోటీసు లేదా స్వాధీనం చేసుకోవు. బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం.. వరుసగా 90 రోజులు చెల్లింపులు చేయకపోతేనే రుణాన్ని చీూాగా పరిగణించాలి. అప్పుడే తదుపరి చట్టపరమైన చర్యలు ప్రారంభమవుతాయి. దీని అర్థం ఒక నెల పాటు చెల్లించకపోవడం వల్ల మీ ఇల్లు కోల్పోయే ప్రమాదం ఉండదు. కానీ నిరంతర నిర్లక్ష్యం ఖరీదైనది కావచ్చు. అటువంటి పరిస్థితిలో ఏమి చేయాలి? మీరు జువీ× మిస్ అయి ఉంటే మీ బ్యాంకును సంప్రదించి కారణాన్ని వివరించండి. జరిమానాతో సహా మొత్తాన్ని వీలైనంత త్వరగా తిరిగి చెల్లించడానికి ప్రయత్నించండి. సమస్య కొనసాగితే మీరు బ్యాంకుతో రీషెడ్యూల్ లేదా మారటోరియం వంటి ఆప్షన్‌ల గురించి బ్యాంకు సిబ్బందితో చర్చించవచ్చు.

# డీమార్ట్‌లో షాపింగ్‌కు వెళుతున్నారా..? ఈ 3 పనులు చేస్తే భారీగా డబ్బులు ఆదా.




నెలవారీ సరుకుల కోసం చాలామంది డీమార్ట్‌కు వెళుతుంటారు. నెలకు సరిపోయే సరుకులను ఒకేసారి కొనుగోలు చేస్తారు. డీమార్ట్‌లో అనేక వస్తువులపై వన్ ప్లస్ వన్, భారీ ఆఫర్లు, డిస్కౌంట్స్ అందుబాటులో ఉంటాయి. దీంతో తక్కువ ధరకే ఇంట్లోకి అవసరమయ్యే ప్రతీ వస్తువు ఒకేచోట లభిస్తుంది. అందుకే డీమార్ట్‌కు వెళ్లి షాపింగ్ చేసేందుకు చాలామంది ఇష్టపడుతుంటారు. అయితే ఆఫర్లను చూసి ఆకర్షితులై చాలామంది ఏది పడితే అది అవసరం లేకపోయినా కొనుగోలు చేస్తుంటారు. దీని వల్ల బిల్లు పెరిగిపోతుంది. కానీ చిన్న చిట్కాలు పాటించడం వల్ల డబ్బులు భారీగా ఆదా చేసుకోవచ్చు. అదెలానో చూడండి.

యాప్‌లో ధరలు చెక్ చేసుకోండి

ప్రస్తుతం డీమార్ట్ యాప్ అందుబాటులో ఉంది. మీరు షాపింగ్‌కు వెళ్లేముందు ఒకసారి యాప్‌లో ధరలు చెక్ చేసుకోండి. మీకు ఇంట్లోకి ఏ వస్తువులైతే కొనుగోలు చేయాలన ుకుంటున్నారో వాటి ధరలు చెక్ చేయండి. కొన్నిసార్లు స్టోర్‌లో కంటే యాప్‌లోనే ధరలు తక్కువగా ఉంటాయి. అలాగే యాప్‌లో అనేక ఆఫర్లు కూడా ఉంటాయి. దీని వల్ల మీరు స్టోర్‌కు వెళ్లడం కంటే ఆన్‌లైన్‌లోనే షాపింగ్ చేయడం వల్ల డబ్బులు పొదుపు చేసుకోవచ్చు. అంతేకాకుండా మీ ప్రయాణ ఖర్చులు, సమయం కూడా ఆదా అవుతాయని చెప్పవచ్చు. డీమార్ట్ సొంత బ్రాండ్స్

డీమార్ట్‌లో ఇంటర్నేషన్ బ్రాండ్స్ నుంచి లోకల్ బ్రాండ్ల వస్తువుల వరకు అన్నీ అందుబాటులో ఉంటాయి. అయితే డీమార్ట్ సొంత బ్రాండ్ల వస్తువులు కూడా అందుబాటులో ఉంటాయి. మిగతా బ్రాండ్లతో పోలిస్తే స్వంత బ్రాండ్ల ధరలు కాస్త తక్కువగా ఉంటాయి. పైన షెల్ఫుల్లో ఉంచుతారు. ఇక ఎండ్ మిగతా ప్రీమియం బ్రాండ్ల కంటే వీటి ధరలు 20 నుంచి 40 శాతం వరకు తక్కువగా ఉంటాయి. అలాగే ఈ వస్తువుల క్వాలిటీ కూడా మెరుగ్గానే ఉంటుంది. ఇక డీమార్ట్ సొంత బ్రాండ్ కలిగిన ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. అలాగే డీమార్ట్‌లో ఆఫర్లను చూసి చాక్లెట్లు, బిస్కెట్లు లాంటి వాటిని ఎక్కువగా కొనుగోలు చేసి డబ్బులు వృధా చేసుకోవద్దు. షెల్ఫ్‌లు గమనించండి

డీమార్ట్‌లో ఎక్కువ ధర కలిగిన వస్తువులను మీ కంటికి కనిపించే ఎత్తులో ఉంచుతారు. ధరలు తక్కువ, డిస్కౌంట్స్ ఉన్న వస్తువులను కింద, పైన షెల్ఫుల్లో ఉంచుతారు. ఇక ఎండ్ షెల్ఫులు, చివరి వరుసలో ఉన్న షెల్ఫుల్లో భారీ డిస్కౌంట్‌తో కూడిన వస్తువులను పెడుతూ ఉంటారు. ఇక క్లియరెన్స్, ప్రమోషన్ సేల్ పేరిట భారీ ఆఫర్లను ఇస్తూ ఉంటారు. డీమార్ట్‌లో షాపింగ్ చేసేటప్పుడు వీటిని గమనించండి.

# గోల్డ్ లోన్ / పర్సనల్ లోన్.. ఏది తీసుకుంటే మంచిది?




ఎమర్జెన్సీగా డబ్బు అవసరం వచ్చినప్పుడు గోల్డ్ లోన్ తీసుకోవాలా? లేదా పర్సనల్ లోన్ తీసుకోవాలా? అనే డౌట్ చాలామందిలో కనిపిస్తోంది. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ లోన్ తీసుకోవాలి అనేది వ్యక్తిగత పరిస్థితులు, అవసరాలపై ఆధారపడి ఉంటుందని అంటున్నారు. మరి అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..గోల్డ్ లోన్ విషయంలో ప్రధాన ప్రయోజనం తక్కువ వడ్డీ రేటు. బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకోవడం వల్ల బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు తక్కువ రిస్క్‌గా భావిస్తాయి. అందువల్ల పర్సనల్ లోన్‌తో పోలిస్తే వడ్డీ సాధారణంగా తక్కువగా ఉంటుంది. అదనంగా గోల్డ్ లోన్ త్వరగా మంజూరు అవుతుంది, క్రెడిట్ స్కోర్ ప్రభావం తక్కువగా ఉంటుంది. అత్యవసరంగా తక్కువ ఖర్చుతో డబ్బు అవసరమైనప్పుడు ఇది అనుకూలంగా ఉంటుంది. అయితే బంగారం తాకట్టు పెట్టాల్సి ఉండటం ప్రధాన లోపంగా నిపుణులు చెబుతున్నారు. చెల్లింపులు ఆలస్యమైతే బంగారం వేలం వేయబడే ప్రమాదం ఉంటుంది. మరోవైపు పర్సనల్ లోన్ పూర్తిగా అన్‌సెక్యూర్డ్ రుణం. ఎలాంటి తాకట్టు అవసరం లేకుండా బ్యాంకులు మంజూరు చేస్తాయి. అందువల్ల బంగారం లేదా ఆస్తి లేకున్నా తీసుకోవచ్చు. వినియోగంలో కూడా పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. కానీ దీనిపై వడ్డీ రేటు సాధారణంగా ఎక్కువగా ఉంటుంది. క్రెడిట్ స్కోర్ బలంగా లేకపోతే రుణం మంజూరు కావడం కష్టమవుతుంది లేదా వడ్డీ మరింత పెరుగుతుంది. నిపుణుల సూచన ప్రకారం, తక్కువ వడ్డీతో త్వరగా రుణం కావాలనుకునే వారు, బంగారం అందుబాటులో ఉన్న వారు గోల్డ్ లోన్ వైపు మొగ్గు చూపవచ్చు. అయితే తాకట్టు పెట్టడానికి బంగారం లేకపోతే లేదా ఆస్తిని రిస్క్‌లో పెట్టాలనిపించకపోతే పర్సనల్ లోన్ సరైన ఎంపిక అవుతుంది. మొత్తంగా అవసరం, తిరిగి చెల్లించే సామర్థ్యం, వడ్డీ భారం వంటి అంశాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవడం ఉత్తమమని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

బుధవారం ,
ఏప్రిల్ 29, 2026
మన పత్రిక ప్రజావాణి తెలుగు డైలీ






## సందీప్ రెడ్డి వంగ డైరెక్టర్ అవ్వకముందే నాకు పరిచయం

నటుడు హర్షవర్ధన్, ప్రస్తుత అగ్ర దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కెడి సినిమా సమయంలో సహాయ దర్శకుడిగా పనిచేసిన రోజులను గుర్తు చేసుకుంటూ, అప్పటి వంగా ప్రవర్తన, వ్యక్తిత్వం గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. అక్కినేని నాగార్జున నటించిన కెడి చిత్రంలో హర్షవర్ధన్ పూర్తి నిడివి పాత్ర పోషించారు. వంగాను "మట్టిలో మాణిక్యం"గా అభివర్ణించిన హర్షవర్ధన్, అప్పట్లోనే సందీప్ డౌన్ టు ఎర్త్ వ్యక్తి అని, సినిమా తప్ప మరో ప్రపంచం తెలియదని పేర్కొన్నారు. తాను మాట్లాడినప్పుడు చిన్న గ్యాప్ వస్తే, పక్కకు వచ్చి కూర్చొని సినిమాకు సంబంధించిన ప్రశ్నలు అడిగేవారని, ఇది అతనిలోని అంకితభావాన్ని చాటిందని తెలిపారు.కెడి దర్శకుడు కె.కె. కిరణ్ బృందంలో శ్రీకాంత్ వంటి కాస్ట్యూమ్ డిపార్ట్‌మెంట్ సభ్యులతో సహా వంగా వంటి వారిని ఎంపిక చేసుకోవడం, కిరణ్ ప్రత్యేకమైన రుచి, విలక్షణమైన క్రాఫ్ట్ టాలెంట్‌కు నిదర్శనమని హర్షవర్ధన్ అన్నారు. ఆ బృందంలోని అందరిలో సందీప్ తనకు బాగా కనెక్ట్ అయ్యారని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు సందీప్ రెడ్డి వంగా ఎంత పెద్ద దర్శకుడైనా, తనతో ఉన్న అనుబంధం మాత్రం అలాగే ఉందని తెలిపారు. అర్జున్ రెడ్డి సమయంలో తన నంబర్ తీసుకుని మెసేజ్ చేయడం పెద్ద విషయం కాదని, అయితే ఎప్పుడైనా ఎదురైనప్పుడు మాట్లాడే తీరును బట్టి, తాను వని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు సందీప్ రెడ్డి వంగా ఎంత పెద్ద దర్శకుడైనా, తనతో ఉన్న అనుబంధం మాత్రం అలాగే ఉందని తెలిపారు. అర్జున్ రెడ్డి సమయంలో తన నంబర్ తీసుకుని మెసేజ్ చేయడం పెద్ద విషయం కాదని, అయితే ఎప్పుడైనా ఎదురైనప్పుడు మాట్లాడే తీరును బట్టి, తాటూట్లాడాలా వద్దా అని ఆలోచిస్తానని అన్నారు. ఫేస్‌బుక్‌లో వంగాకు తాను పంపిన సందేశానికి "సర్ లెట్స్ క్యాచ్ అప్ సర్" అని వంగా వెంటనే బదులివ్వడం, వారి పాత అనుబంధాన్ని గుర్తు చేసిందని వివరించారు.సందీప్ రెడ్డి అర్జున్ రెడ్డి సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యారు. మొదట సినిమాతోనే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించారు. ఈ మూవీ తర్వాత సందీప్ రెడ్డి తెరకెక్కించే ప్రాజెక్టులపై విపరీతమైన క్రేజ్ నెలకొంది. ఈ క్రమంలోనే యానిమల్ మూవీతో మరోసారి సెన్సేషన్ అయ్యారు. ఈ సినిమా క్రియేట్ చేసిన ప్రభంజనం గురించి చెప్పక్కర్లేదు.



## ఆ హీరో నాకు చాలా చాలా స్పెషల్.

అనుష్క శెట్టి తన సినీ రంగ ప్రవేశాన్ని ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఆమె సినీ ప్రస్థానం పూరి జగన్నాథ్ గారి ద్వారా మొదలైందని వెల్లడించారు. ఈ నివాస్ భార్య, తన యోగా స్నేహితురాలు శ్రీను అన్న ద్వారా పూరి జగన్నాథ్ ని కలవమని సూచించినప్పుడు, అనుష్క స్వతహాగా సిగ్గరి కావడంతో మొదట నిరాకరించారు. అప్పుడు ఆమె ముంబైలో ఒక సంవత్సరం పాటు ఉన్నారు. పూరి జగన్నాథ్ కి ఫోన్ చేయమని అడిగినా, భయంతో ఫోన్ చేయలేదని, "చేశాను, కానీ కుదరదు" అని అబద్ధం చెప్పానని ఆమె గుర్తు చేసుకున్నారు. తన యోగా గురువు భరత్ కి కూడా ఇలాగే అబద్ధం చెప్పారట.మొదట వెనుకాడినా, మళ్లీ అవకాశం వచ్చినప్పుడు, తన చుట్టూ ఉన్నవారు ప్రోత్సహించడంతో పూరి జగన్నాథ్ ని కలిశారు. చిన్నప్పటి నుండి సినిమాలను, టీవీని చూడని అనుష్కకు పోర్ట్‌ఫోలియో చిత్రాలు ఉండాలనే విషయం తెలియదు. కలిసినప్పుడు ఫోటో ఉందా అని అడిగితే, పర్సులో ఉన్న పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను ఇచ్చారట. అయినప్పటికీ, పూరి జగన్నాథ్ ఆమె అమాయకత్వాన్ని మెచ్చుకుని నవ్వారట. మరుసటి రోజు హైదరాబాద్ రమ్మని పిలిచారు, అయితే ఆమెకు యోగా క్లాసులు ఉన్నందున రాలేనని, శుక్రవారం వస్తానని చెప్పడంతో ఒక స్నేహితురాలు "అది వాళ్లకు ఆటిట్యూడ్ లాగా అనిపిస్తుంది" అని హెచ్చరించిందట. అయితే అది తన అమాయకత్వం అని అనుష్క తెలిపారు. గురువారం సాయంత్రం పూరి జగన్నాథ్ మళ్లీ ఫోన్ చేసి, క్లాసులు అయ్యాక రమ్మని చెప్పడంతో హైదరాబాద్ వెళ్లారు.మొదట వెనుకాడినా, మళ్లీ అవకాశం వచ్చినప్పుడు, చిత్రాలు ఉండాలనే విషయం తెలియదు. కలిసినప్పుడు ఫోటో ఉందా అని అడిగితే, పర్సులో ఉన్న పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను ఇచ్చారట. అయినప్పటికీ, పూరి జగన్నాథ్ ఆమె అమాయకత్వాన్ని మెచ్చుకుని నవ్వారట. మరుసటి రోజు హైదరాబాద్ రమ్మని పిలిచారు, అయితే ఆమెకు రమ్మని చెప్పడంతో హైదరాబాద్ వెళ్లారు.షన్ కోసం వెళ్ళినప్పుడు, నాగార్జున మాస్ సినిమా షూటింగ్ చేస్తున్నారు. అదొక ఆడిషన్ అని తనకు అస్సలు తెలియదని, సినిమా చేయమని పిలిచారు కాబట్టి వెళ్తున్నాను అనుకున్నానని అనుష్క చెప్పారు. అక్కడ మేకప్ టెస్ట్ జరిగింది. అదే ఆడిషన్ కు పర్మీత్ ఠక్కర్ అనే మిస్ ఇండియా పోటీదారు కూడా వచ్చిందని, ఆమెకు మేకప్ గురించి, ఫోటోషూట్‌ల గురించి పూర్తిగా తెలుసునని అనుష్క వివరించారు. ఫోటోషూట్ సమయంలో సంగీతం, ఫ్యాన్ ఉపయోగించడం చూసి తనకు డాన్స్ చేయమంటారేమో అని భయం వేసిందట.

## అమ్మవారు చాలా పవర్‌ఫుల్.. ఆ గుడికి వెళ్లాకే నా లైఫ్ మారిపోయింది..



అక్కడి సినిమా ఇండస్ట్రీలోకి కమల్ హాసన్ వారసురాలిగా ఎంట్రీ ఇచ్చింది శ్రుతిహాసన్. యూనివర్సల్ హీరో కమల్ హాసన్ కూతురు అయినప్పటికీ తన టాలెంట్ తోనే ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. మొదట్లో సింగర్ గా చేసిన ఈ అమ్మడు ఆతర్వాత హీరోయిన్ గీతా మారిపోయింది. అనగనగ ఓ ధీరుడు అనే సినిమాతో హీరోయిన్ గా కెరీర్ మొదలు పెట్టిన ఈ అమ్మడు ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. కాగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన గబ్బర్ సింగ్ సినిమాతో హిట్ అందుకుంది. అంతే ఆ సినిమా తర్వాత అమ్మడి రేంజ్ మారిపోయింది. వరుస సినిమాలతో బిజీ అయ్యింది. తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేసింది ఈ ముద్దుగుమ్మ..కేవలం హీరోయిన్ గానే కాదు సింగర్ గాను ప్రతిభ చాటుకుంటుంది శ్రుతిహాసన్. ఇటీవలే వారణాసి సినిమా కోసం సంచారి అనే సాంగ్ పాడింది. ఇక ప్రభాస్ నటించిన సలార్ సినిమాతో పాన్ ఇండియా హీరోయిన్ గా మారిపోయింది శ్రుతిహాసన్. ఆమధ్య శ్రుతి రెండుసార్లు ప్రేమలో పడింది. కానీ ప్రేమ ఈ అమ్మడికి కలిసిరాలేదనే చెప్పాలి.. దాంతో తాను ప్రస్తుతం సింగిల్ గానే ఉన్నా అంటూ తెలిపింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో శ్రుతి తన భక్తి భావన గురించి ఓ ఇంటర్వ్యూలో తెలిపింది.

ఇది కూడా చదవండి : అప్పుడు ఈవెంట్‌లో పన్నీరు చల్లింది.. ఇప్పుడు కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్.. ఈ అమ్మడికి క్రేజ్ మాములుగా లేహీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు సక్సెస్ ఫుల్ గా దూసుకుపోతుంది.కెరీర్ బిగినింగ్ లో హిట్ కోసం కష్టపడ్డ ఈ చిన్నదానికి దు

ఇటీవల శ్రుతిహాసన్ అస్సాంలోయూనివర్సల్ హీరో కమల్ హాసన్ కూతురు శ్రుతిహాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు సక్సెస్ ఫుల్ గా దూసుకుపోతుంది.కెరీర్ బిగినింగ్ లో హిట్ కోసం కష్టపడ్డ ఈ చిన్నదానికి ఇప్పుడు వరుస హిట్స్ వస్తున్నాయి. ఇటీవలే సలార్ సినిమాతో పాన్ ఇండియా హీరోయిన్ గా మారిపోయిందిని గువాహటిలో నీలాచల్ కొండ పై ఉన్న కామాఖ్యా టెంపుల్( వారాహి అమ్మవారు) ను దార్శించుకుంది. వారాహి అమ్మవారిని దర్శించుకున్న తర్వాత తన జీవితంలో మంచి మార్పులు వచ్చాయని శ్రుతి చెప్పుకొచ్చింది. ఇటీవల నేను వారాహీ మాత ఆలయానికి వెళ్లాను. మనమే కాదు.దేవుళ్ళు కూడా మనల్ని ఎంచుకుంటారు.యూనివర్సల్ హీరో కమల్ హాసన్ కూతురు శ్రుతిహాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు సక్సెస్ ఫుల్ గా దూసుకుపోతుంది.కెరీర్ బిగినింగ్ లో హిట్ కోసం కష్టపడ్డ ఈ చిన్నదానికి ఇప్పుడు వరుస హిట్స్ వస్తున్నాయి. ఇటీవలే సలార్ సినిమాతో పాన్ ఇండియా హీరోయిన్ గా మారిపోయింది ఒక మిత్రుడు నన్ను టెంపుల్ కు వెళ్దాం రా అని పిలిచాడు. సరే అని వెళ్ళా.. అది చాలా చిన్న ఆలయమే. అయితే గర్భగుడిలోకి వెళ్లగానే నిజమైన భక్తి పారవశ్యాన్ని పొందాను. ఎలాంటి ఆడంబరం లేదు. వీఐపీల క్యూ లేదు. ఆశ్చర్యంగా అనిపించింది. వారాహి అమ్మవారు శక్తివంతమైన దేవత ' అని నటి శృతి హాసన్ చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.



## ఒక్క ఛాన్స్ కోసం ఆ హీరో తండ్రిని బ్రతిమిలాడా.

ప్రముఖ తమిళ నటుడు సత్యరాజ్ గురిని ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. తమిళ్ హీరో అయినప్పటికీ తెలుగులో పలు సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సత్యరాజ్. ఇక తెలుగు ప్రేక్షకులకు కట్టప్ప పాత్ర ద్వారా మరింత దగ్గరయ్యాడు. ప్రభాస్ హీరోగా నటించిన బాహుబలి సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సత్యరాజ్, ఆ పాత్రలో ఒదిగిపోయి తన నటనతో అందరినీ ఆకట్టుకున్నారు. ఇప్పుడు స్టార్ నటుడిగా రాణిస్తున్న సత్యరాజ్ అంత ఈజీగా ఈ పొజిషన్ కు రాలేదు. ఆయన సినీ ప్రస్థానం ఎన్నో మలుపులతో కూడుకున్నది. కెరీర్ ప్రారంభంలో తెలుగు, తమిళ భాషల్లో విలన్ పాత్రలు పోషించిన ఆయన, ఆ తర్వాత స్టార్ హీరోగా కొనసాగారు. ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తమిళ, తెలుగు చిత్రాలలో తనదైన ముద్ర వేస్తున్నారు.సత్యరాజ్ అసలు పేరు రంగరాజు. హిందీ నటుడు రాజేష్ ఖన్నా అంటే ఆయనకు అమితమైన అభిమానం. ఆయన స్ఫూర్తితోనే ఎలాగైనా వెండితెరపై మెరవాలని ఆయనలో ఆశ రగిలింది. అయితేౄర్తి చేయమని సలహా ఇచ్చి శివకుమార్ ఆయనను పంపించేశారట. కానీ సత్యరాజ్ పట్టు వదలకుండా చెన్నైలోనే ఉంటూ అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు.అలా కమల్ హాసన్ హీరోగా నటించిన సట్టమ్ ఎన్ కైయిల్ చిత్రంలో తొలిసారిగా ఒక కీలకమైన పాత్రలో, ప్రధాన విలన్ అనుచరుడిగా కనిపించారు. ఆ తర్వాత 1985లో కార్తీక్ రఘునాథ్ రూపొందించిన సావి చిత్రంలో తొలిసారిగా హీరోగా నటించి, తన నటనా ప్రస్థానంలో మరో అడుగు వేశారు. సత్యరాజ్ తన సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. తమిళనాడు ప్రభుత్వం నుండి కలైమామణి అవార్డు, ఎం.జి.ఆర్ అవార్డు, పెరియార్ అవార్డులను అందుకున్నారు. అంతేకాకుండా, ఫిలింఫేర్ అవార్డులు, విజయ్ అవార్డులు కూడా ఆయనను వరించాయి. బాహుబలి చిత్రంలో కట్టప్ప పాత్ర ఆయనను యావత్ ప్రపంచానికి పరిచయం చేసింది.

## ఆ హీరో కామెడీ అనుకుంటారు.. కానీ అతడు గొప్ప నటుడు..



టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ శ్రీను వైట్ల , మాస్ మహారాజా రవితేజల కాంబినేషన్ అనగానే మనకు వెంటనే గుర్తొచ్చేవి 'నీ కోసం', 'వెంకీ', 'దుబాయ్ శీను' వంటి సూపర్ హిట్ చిత్రాలు. వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం కేవలం దర్శకుడు, నటుడి స్థాయిలోనే కాకుండా అంతకు మించిన స్నేహంలా ఉంటుంది. తాజాగా రవితేజ గురించి శ్రీను వైట్ల పంచుకున్న కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయిమే మారిపోతుందని, అందరినీ ఉత్సాహంగా ఉంచుతూ పనిని సులభతరం చేస్తారని అన్నారు.. రవితేజ కేవలం మాస్ యాక్షన్ మాత్రమే కాకుండా, కామెడీ టైమింగ్‌లో కూడా కింగ్ అని ఆయన తెలిపారు.రవితేజ కెరీర్ ఆరంభం నుండి తన ప్రయాణంలో తోడుగా ఉన్నారని, తన దర్శకత్వ ప్రతిభను నమ్మి అవకాశాలిచ్చిన ఈ సినిమాలో ఆయన పోషించిన వైవిధ్యమైన పాత్రలు ప్రేక్షకులకి కొత్త అనుభూతిని ఇస్తాయని తెలిపారు. రవితేజ బాడీ లాంగ్వేజ్‌కు తగినట్టుగా కథలను సిద్ధం చేయడం తనకు ఎప్పుడూ ఇష్టమని, ఆయనతో పనిచేయడం వల్ల దర్శకుడిగా తనకు ఎంతో స్వేచ్ఛ లభిస్తుందని వివరించారు.

Printed, Published and Owned by **RAYINIPATLA KUMARASWAMY**, Printed at **RAMANI WEB OFFSET PRINTERS**, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : **RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS**, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. **RNI NO:TGTEL/25/A5443** Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com